


శుక్రవారం, 19 సెప్టెంబర్ 2025

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

పేజీలు 12





## రోగుల బాధలు పట్టని

# అధికార యంత్రాంగం

### ఇష్టారాజ్యంగా నిర్మాణాలు

**రోజుకో కొత్త రకంగా నిర్మాణం చేపట్టి రోగులకు ఇబ్బందులు**

**ఇప్పటికే కొందరి అతి వ్యవహారంతో ఆసుపత్రి వ్యవహారం రచ్చ**

**విధులు మరిచి అన్నింటా పెత్తనం చెలాయిస్తున్న వైనం**

**నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అత్యవసర వైద్య విభాగం నూతన నిర్మాణం రోజుకొక కొత్త మలుపు తిరుగుతోంది. గతంలో అత్యంత విశాలంగా ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఓ టీ సేవలను కూడా పైన ఉన్న ఇతర విభాగానికి మార్చారు. ప్రస్తుతం అత్యవసర వైద్య విభాగంలో వైద్య సేవలను మరింత విస్తృతం చేయాలనే ఉద్దేశంతో గతంలో ఉన్న ఉన్నతాధికారి అత్యంత కీలకంగా వ్యవహరించి రోగులకు ఇబ్బంది కలగకుండా అన్ని చర్యలు చేపట్టారు. కానీ కొందరి అత్యుత్సాహం తమ విధులను పట్టించుకోకుండా ఇతర వ్యవహారాలలో తలదూరుస్తూ ఇటు పాలనను అటు ఆసుపత్రి వ్యవహారాలలో అత్యంత ఇబ్బందికరంగా చేస్తూ ఆసుపత్రిని భ్రష్టు పట్టించే దిశగా వ్యవహరిస్తున్న కొంతమంది ఉన్నతాధికారుల జోక్యం రోగులకు త్వరలో శాపంగా మారనుంది.**

మిగతా 2లో

అనంతపురం, మేజర్ న్యూస్ : ఇప్పటికే ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో ఉన్న అత్యవసర వైద్య విభాగం లో కేవలం 18 బెడ్లు మాత్రమే అందు బాటులో ఉన్నాయని దీంతో ప్రస్తుతం నిర్మాణం చేస్తున్న దానిలో అత్యధికంగా 50 వరకు బెడ్లు అందుబాటులోకి వస్తాయని అందరూ ఎంతో సంబరప డ్డారు. కానీ కొందరు ఉన్నతాధికారుల దౌర్భాగ్యమైన నిర్ణయాలతో ఆసుపత్రి మరోసారి ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది.



## అధునాతన హంగులతో గుత్తి బస్టాండ్‌ను నిర్మిస్తాం

**- ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు**

**ప్రయాణికులకు సదుపాయాలు కల్పిస్తాం**

గుత్తి, మేజర్ న్యూస్ : అధునాతన హంగులతో గుత్తి ఆర్టీసీ బస్టాండ్‌ను నిర్మిస్తామని ఆర్టీసీ ఎండీ ద్వారక తిరుమలరావు పేర్కొన్నారు. గురువారం గుత్తి ఆర్టీసీ బస్టాండ్ కు ఎండీ విచ్చేశారు. విచ్చేసిన అయనకు చైర్మన్ పూల నాగరాజు, ఆర్టీసీ కడప జోన్ ఈడీ చంద్రశేఖర్, ఈడిఇ చంగళ్ రెడ్డి, డిపిటిఓ శ్రీలక్ష్మి, డియం గంగాధర్, డియస్పీ శ్రీనివాసులు, టిడిపి పట్టణ అద్యక్షుడు యంకే చౌదరి, మార్కెట్ యార్డు చైర్మన్ సూర్యప్రతాప్, అసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ చికెన్ శీనా పూలమాలలు వేసి పుష్పగుచ్చంతో స్వాగతం పలికారు. అనంతరం గుత్తి బస్టాండ్ ను తనిఖీ చేసి పరిసర ప్రాంతాలను పరిశీలించారు. గత నాలుగు దశాబ్దా లుగా ఉన్న ఆర్టీసీ బస్టాండ్ పూర్తి శిధిలావస్థకు చేరుకుందని పైకప్పులు ఉడి పడటంతో ప్రయాణికులు గాయపడిన సంఘటనలను చికెన్ శీనా యండీ దృష్టికి తీసుకెళ్లారు. ఆర్టీసీ బస్టాండ్ ను పునఃనిర్మాణం చేయించాలని కోరారు. అంతేకా కుండా బస్టాండ్ సమస్యలు, ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులు పై సిపిఐ మండల కార్యదర్శి రామదాసు యండీ కు తెలియజేశారు.

మిగతా 3లో



## రైతులను ఇబ్బంది పెట్టొద్దు!

### పొలం గట్టు వివాదం.. దౌర్జన్యం చేయడం మంచి పద్ధతి కాదు

**ఈశ్వర్ రెడ్డి పై ఆరోపించిన సర్పంచ్ గంగప్ప, శివారెడ్డి**

**రైతులకు న్యాయం చేయాలని సర్పంచ్ గంగప్ప ఆవేదన**

**అధికారులు చెప్పిన పట్టించుకోవా ? : ఈశ్వర్ రెడ్డి**

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : ఎన్నో సంవత్సరాలుగా రైతులు తమ తమ పొలాల మధ్యలో ఉండే దారిని కబ్జా చేసి, రైతులపైనే దుర్భాషలాడుతున్న ఈశ్వర్ రెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలని సర్పంచ్ గంగప్ప డిమాండ్ చేశారు.. గురువారం మండలంలోని మురడి గ్రామంలో

మిగతా 4లో

## పథకాలపై రైతులకు

# అవగాహన కల్పించాలి..

**వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలి : జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్**



**వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు రైతులకు అందు బాటులో ఉండాలని, ఆయా శాఖల పరిధిలో అమలవుతున్న పథకాలను క్షేత్రస్థాయిలో రైతులకు చేరవేసే విధంగా విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు.**

అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్..

మిగతా 3లో



**దొంగ ఓట్లకు వ్యతిరేకంగా**

## ప్రజా ఉద్యమం

**ఓట్ల చోరీపై వచ్చే నెల 15వరకు సంతకాల సేకరణ**

**జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వై మధుసూదన్ రెడ్డి**

ఉరవకొండ, మేజర్ న్యూస్ : దేశవ్యాప్తంగా ఓటర్ల ఓటు హక్కును కాపాడటానికి పోరాటం చేయాల్సిన అవసరం వచ్చిందని అనంత జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వై. మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు.

మిగతా 4లో

## మాజీ సర్పంచ్ మృతి



పామిడి, రూరల్ మేజర్ న్యూస్: మండలంలోని పాళ్యం గ్రామానికి చెందిన మాజీ సర్పం చ ఓబులేసు గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న టీడీపీ మండల ఇన్చార్జి గుమ్మనూరు ఈశ్వర్ పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామ ర్శించారు. గత టీడీపీ హయాంలో సర్పంచుగా సేవ లందించారు. క్షేత్రస్థాయిలో టీడీపీ బలోపేతానికి ఎంతగానో కృషి చేశారన్నారు. మృ తుని కుటుంబానికి అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఎన్డీయే కూటమి నాయ కులు, కార్యకర్తలు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## గుంతకల్లు ఆర్టీసీ బస్టాండ్ అభివృద్ధికి సహకరించండి

### ఆర్టీసీ ఎండీ ద్వారక తిరుమలరావుకు వినతి



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు మండలం ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి, గుత్తి మరియు గుంతకల్లు ఆర్టీసీ బస్టాండ్ మరియు డిపోలను పర్యవేక్షించడానికి విచ్చేసిన ఆర్టీసీ ఎండీ ద్వారక తిరుమల రావుని మరియు ఆర్టీసీ రీజనల్ చైర్మన్ నాగరాజులను గుంతకల్ ఆర్టీసీ డిపో నందు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గుత్తి ఆర్టీసీ బస్టాండు అభివృద్ధికి నాలుగు కోట్ల రూపాయలు కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే గుంతకల్ పట్టణ ఆర్టీసీ బస్టాండ్ కు కూడా నిధులు కేటాయించి అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బివిఎస్ కృష్ణారెడ్డి, టిడిపి నాయకులు రామన్న చౌదరి, బండారు ఆనంద్, తలారి మస్తానప్ప, గుంతకల్ ఆర్టీసీ బస్టాండ్ మరియు డిపో సిబ్బంది కూటమి నాయకులు పాల్గొన్నారు.

## విఆర్ఏ సమస్యలు పరిష్కరించాలి




గుత్తి, మేజర్ న్యూస్ : మండలంలోని గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలు పరిష్కారించాలని గ్రామ రెవెన్యూ సంఘం నాయకులు అధ్వర్యంలో గురువారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. సంఘం నాయకులు సుధాకర్, చిరంజీవి, నారాయణ స్వామి మాట్లాడుతూ అర్హులైన విఆర్ఏ లకు వీఆర్వో అటెండర్ వాచ్ మెన్ డ్రైవర్లుగా పదోన్నతులు ఇవ్వాలని నామిని విఆర్ఏలను క్రమబద్ధీకరించాలని వయస్సుతో పరిమితం లేకుండా చనిపోయిన విఆర్ఏ కుటుంబానికి ఉద్యోగం కల్పించాలని, సమాన పని సమాన వేతనం కల్పించాలని, రీ సర్వేకు వెళ్లిన విఆర్ఏ లకు అదనంగా వేతనం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో విఆర్ఏ లు జగదీష్, వినోద్, సుధాకర్, ఆదినారాయణ, ధనంజయ్యతో పాటు మిగిలిన విఆర్ఏ లు పాల్గొన్నారు.

## చిన్నారులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలి



ఉరవకొండ, మేజర్ న్యూస్ : అంగన్వాడి కేంద్రాలకు వచ్చే చిన్నారులు పరిశుభ్రమైన వాతావరణంలో ఉండేలా అంగన్వాడీలు అవసరమైన చర్యలు చేపట్టాలని స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ ఎం జయప్రకాష్ గౌడ్, అంగన్వాడి సూపర్వైజర్ రాజేశ్వరి తెలిపారు. గురువారం పట్టణంలోని పురాతన మల్లేశ్వర ఆలయం అంగన్వాడి కేంద్రం వద్ద స్వచ్ఛ హి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రం తో పాటు చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రత చర్యలు చేపట్టారు. అంగన్వాడి లబ్ధిదారులు, చిన్నారుల చేత స్వచ్ఛ హి సేవ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్త ధనలక్ష్మి, రేణుకాదేవి, నాగమణి, చిన్నారులు, అంగన్వాడీ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## బెలుగుప్ప ప్రభుత్వ వైద్యశాలలో "స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్"

### కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ, డాక్టర్లు, నాయకులు

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : సెప్టెంబర్ 17వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల ఆరోగ్యం కోసం సంయుక్తంగా నిర్వహిస్తున్న "స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమం బెలుగుప్ప ప్రభుత్వ వైద్యశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఎంపీపీ పెద్దన్న, జనసేన మండల అధ్యక్షులు సుధీర్ మాజీ ఎంపిటిసి కంచరాముడు పాల్గొనగా డాక్టర్ కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం నాయకులు డాక్టర్లు మాట్లాడుతూ కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా మహిళాల సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రత్యేక కార్యక్రమం చేపడుతుందని, ముఖ్యంగా స్త్రీ ఆరోగ్యంగా ఉండాలని, అప్పుడే కుటుంబం మొత్తం ఆరోగ్యంగా ఉంటుందని, అందుకే ఆమె ఆరోగ్యం ఎంతో ముఖ్యమని తెలిపారు. అనంతరం బెలుగుప్ప గ్రామం నుంచి వచ్చిన మహిళలకు వృద్ధులకు బీపీ షుగర్ అనేకమైన ఆరోగ్య పరిక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలు అనంతరం అనారోగ్యం గా ఉన్న మహిళలకు, వృద్దులకు ఉచితంగా మందులు అందించారు. మహిళలకు ఆరోగ్య, వైద్య పరీక్షలుఅనంతపురం ప్రభుత్వ



వైద్యశాల నుంచి వచ్చిన స్పెషలిస్ట్ డాక్టర్ డింపుల్ మరియు ప్రియాంక నిర్వహించి వారికి కావలసిన మందులను అందించారు. దాదాపు 264 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు డాక్టర్ కార్తీక్ రెడ్డి తెలిపారు. అలాగే శుక్రవారం రామసాగరం, గంగవరం వైద్యశాలలో "స్వస్త్ నారి" కార్యక్రమం ఉంటుందని, కావున గంగవరం రామసాగరం గ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని వైద్య సేవలు చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ సి డి ఎస్ సూపర్వైజర్ రమాదేవి, వైద్య సిబ్బంది పద్మావతి, వెంకటరమణ విజయ్ కుమార్ రాంబాబు, ఏఎన్ఎంలు అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఈశ్వర్ రెడ్డి, పరమేశ్వరప్ప పై కేసు నమోదు

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్: మండలంలోని మురిడి గ్రామంలోని పొలం దారి వివాదంపై నెలకొన్న దుస్థితిపై కేసు నమోదు చేశారు. గత 100 సంవత్సరాల నుండి వెళుతున్న రస్తాలో బుధవారం నాడు మంజునాథ మరియు అతని భార్య పైరస్తాలు నడుచుకుంటూ పోతుండగా, మురిడి గ్రామానికి చెందిన ఈశ్వర్ రెడ్డి కురువ పరమేశ్వరప్పలు అడ్డగించి, మీరు ఈ రస్తాలో పోయేందుకు హక్కు లేదు అంటూ నానా దుర్భాషలాడినారని మంజునాథ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి తెలిపారు.

## అత్య-పాత్య అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా జట్టులు ఎంపికలు

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : అనంతపురం జిల్లా అత్య-పాత్య అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్త్రీ, పురుషుల జట్ల ఎంపికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ షాహీదా, అధ్యక్షులు అన్వర్ బాషా ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా స్త్రీ, పురుషుల జట్టుల ఎంపికలు ఈ నెల అనంతపురం నగరంలోని గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజ్ లో నిర్వహి స్తున్నట్లు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు జిల్లా జట్టుకు ప్రాధినిత్యం వహించి పల్నాడులో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని హాజరు అయ్యే క్రీడాకారులు ఈనెల 21న ఉదయం10 గంటలకు హాజరు కావాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9989885225 నెంబర్ సంప్రదించాలని తెలిపారు.

## కంబదూరు ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య

**కర్ణాటక మద్యం అమ్మితే క్రిమినల్ కేసులు తప్పవు - అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెంట్**

**పెండింగ్ కేసులో త్వరగా ముగించాలి - డిప్యూటీ కమిషనర్**



కంబదూరు, మేజర్ న్యూస్ : కంబదూరు మండల కేంద్రంలో ఎక్సైజ్ ప్రొహిబిషన్ స్టేషన్ ను గురువారం అనంతపురం డిప్యూటీ కమిషనర్, నాగ మద్దయ్య, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెంట్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య మాట్లాడుతూ కంబదూరు ఎక్సైజ్ పరిధిలోని పెండింగ్ కేసులను త్వర త్వరగా కంప్లీట్ చేయాలని ఇన్స్పెక్టర్ సునీల్ కుమార్ సిబ్బందికి సూచించారు. కర్ణాటక ప్రాంతం నుండి ఆంధ్రకు కర్ణాటక మద్యం తరలించే వారికి క్రిమినల్ కేసులు కడతామని ఆయన అన్నారు. బార్డర్ ప్రాంతంలో గట్టిగా పాటిస్తూ కర్ణాటక మధ్యాన్ని అరికట్టాలని ఆయన సిబ్బందికి సూచించారు. మండల పరిధిలోని పలు గ్రామాలలో నాటుసారా తయారు చేయకుండా గమనించి నాటు సారా తయారీ ఆపాలని అధికారులకు ఆయన సూచించారు. పెండింగ్ కేసులను వాటి పక్కా వివరాలు తెలుసుకొని తొందరగా ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి చార్జిషీట్ కోర్టులు వేసి సీసీ తీసుకోవాలని ప్రొహిబిషన్ ఇన్స్పెక్టర్ సునీల్ కుమార్ కు సూచించారు. అక్రమంగా తరలిస్తున్న మద్యం వాహనాలను వేలం వేయాలని, అధికారులకు డిప్యూటీ కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై బాలకృష్ణ, హెడ్ కానిస్టేబుల్ రాజు, వెంకటేష్, కానిస్టేబుల్ వాసు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## రోగుల బాధలు పట్టని అధికార యంత్రాంగం

➤➤ మొదటి పేజీ తరువాయి

రోగులకు సేవ చేయాలనే ఇంగిత జ్ఞానం కూడా వారికి లేక వారు ఏనాడో రోగుల బాగోగులను పట్టించుకున్న పాపాన పోలేదు అలాంటి వరికి ఆసుపత్రి వ్యవహారాలలో ఉన్నతాధికారులుగా పెత్తనం అందించిన పాపం రోగులకు శాపంగా మారనుందని తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధానంగా ఆసుపత్రిలో ప్రస్తుతం నిర్మిస్తున్న అత్యవసర వైద్య విభాగంలో ఎవరికి వారికి ప్రత్యేకమైన గదులను కేటాయించి మరోసారి రోగుల బాధలను పట్టించుకోకుండా తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ వారికి మరోసారి తిప్పలు తప్పేలా లేవని అనుమానం కలుగుతోంది. అదేవిధంగా ప్రస్తుతం ఉన్న అత్యవసర వైద్య విభాగం నుంచి నూతనంగా నిర్మిస్తున్న వైద్య విభాగానికి ఎలాంటి ఆటంకం లేకుండా ప్రత్యేకమైన రహదారిని ఏర్పాటు చేశారు. కానీ ఇటీవల బాధ్యతలు తీసుకున్న ఉన్నతాధికారి దానిని మూసేసి ఇతర మార్గం నుంచి వెళ్లేందుకు ముప్పతిప్పలు రోగులు పడాల్సిందే అంటూ హుకుం జారీ చేశారు. రోగుల బాధలు ఏనాడూ చూడని అధికారులకు పెత్తనం ఇస్తే దౌర్భాగ్యం ఇలాగే ఉంటుందంటూ తీవ్రంగా విమర్శిస్తున్నారు.

కనీస కనికరం లేని ఉన్నతాధికారుల వ్యవహారంతో రోగులు రోజురోజుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా తమ ఆలోచన విధానాలలో మార్పులు తీసుకువచ్చి రోగులకు ఉపయోగపడే విధంగా ఆసుపత్రిలో నిర్మాణాలను ఏర్పాటు చేసి రోగులకు సహకరించండి మహాప్రభు అని కోరుతున్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



కనేకల్లు, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం రేషన్ వినియోగదారులకు మంజూరు చేసిన స్మార్ట్ రేషన్ కార్డులను గత ప్రభుత్వం లాగా ఎవరి ఫోటోలు వేయకుండా కేవలం ఆంధ్రప్రదేశ్ అధికారిక ముద్రణ మాత్రమే వేసి స్మార్ట్ రేషన్ కార్డులను రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నామని తెదేపా నాయకులు తెలిపారు. కనేకల్ మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో తెలుగుదేశం నాయకులు రెవెన్యూ అధికారులు స్మార్ట్ కార్డులు పంపిణీ అర్హులైన వారి ఇళ్ల దగ్గరకు వారికి వెళ్లి అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు బాలినేని నవీన్, హనుమప్ప, వన్నూరు స్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

## వాల్మీకి సర్కిల్లో అభివృద్ధి పనులను పరిశీలించిన టిడిపి నాయకులు అవినాష్



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని నూతనంగా ఏర్పాటు చేస్తున్న వాల్మీకి సర్కిల్ అభివృద్ధి పనులను టిడిపి నాయకులు అవినాష్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు అవినాష్ మాట్లాడుతూ పట్టణంలోని వాల్మీకి మహర్షి సర్కిల్ నిరుప యోగంగా ఉందని, ఎమ్మెల్యే సురేంద్రబాబు సొంత నిధులతో వాల్మీకి సర్కిల్, పట్టణంలోని డివైడర్లను తదితర పనులను చేయిస్తున్నారు. పట్టణంలోని రాబోయే రోజుల్లో రోడ్లు వీధిలైట్లు తదితర పనులను ఎమ్మెల్యే సురేంద్రబాబు అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పథకాలపై రైతులకు అవగాహన కల్పించాలి..

» మొదటి పేజీ తరువాయి

గురువారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో వ్యవసాయ, అనుబంధ రంగాల అధికారులు తో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యూరియా పంపిణీకి సంబంధించి అవసరం ఉన్న చోట తప్పకుండా సరఫరా చేసి పంపిణీ చేయాలన్నారు. ఐఎఫ్ఎంఎస్ ఆన్లైన్ పోర్టల్లో, భౌతిక నిల్వలు తేడా లేకుండా యూరియా పంపిణీని మానిటర్ చేయాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని, మార్క్ఫెడ్ డిఎంని ఆదేశించారు. ఇందుకు సంబంధించి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి వచ్చే బుధవారంలోపు ఆన్లైన్ నివేదిక అందించేలా చూడాలని, యూరియా పంపిణీకి సంబంధించిన నివేదిక రోజు అందించాలన్నారు. ప్రస్తుతం జిల్లాలో మొక్కజొన్న, వేరుశనగ, తదితర పంటలు కోత దశలో ఉన్నాయని, వాటి ప్రస్తుత మార్కెట్ ధరలను గమనిస్తూ సీఎం యాప్ లో క్షేత్రస్థాయి సిబ్బంది అందరూ నమోదు చేసేలా పర్యవేక్షించాలని మార్కెటింగ్ ఏడీని ఆదేశించారు. ఉద్యాన శాఖ, మార్కెటింగ్ అధికారులు కలిసికట్టుగా పని చేయాలని, ప్రణాళిక తయారు చేసుకుని ప్రైవేట్ డీలర్లతో రైతులను కలిపేలా చూడాలన్నారు. యూరియా అవుట్ రీచ్, ఆయా శాఖల పరిధిలో జరిగే ఇతర కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ఇందులో ప్రతిక్షేత్ర స్థాయి సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని, ప్రతి కార్యక్రమం గురించి వివరించాలన్నారు. క్షేత్రస్థాయిలో ఆయిల్ ఫామ్ తోటల సాగుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, వీలైనంత వరకు ఒకే గ్రామంలో ఎక్కువ ఆయిల్ ఫామ్ తోటల సాగు చేయించాలన్నారు. నేషనల్ బ్యాంబో మిషన్ (ఎన్బిఎం) లక్ష్యాలు చేరుకునేందుకు దృష్టి సారించాలన్నారు. అవుట్ రీచ్ కార్యక్రమాల్లో ఏపీఎంఐపీ అధికారి, ఆయా శాఖల అధికారులు కూడా పాల్గొనాలన్నారు. సిరికల్చర్ శాఖకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. పశుకిషాన్ క్రెడిట్ కార్డులను 100 శాతం పారదర్శకంగా అందజేయాలని, ప్రతి సమావేశంలోనూ ఈ కార్డుల గురించి రైతులకు తెలియజేయాలన్నారు. జిల్లాలో చేపల ఉత్పత్తి మరింత పెరగాలన్నారు. పెండింగ్ ఉన్న ఎంపీఎఫ్సి గోడౌన్స్ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని, ఎంపీఎఫ్సి గోడౌన్స్ యాక్టివ్ గా ఉంటేనే పిఏసిఎస్ ద్వారా రైతులకు అనుసంధానం ఉంటుందన్నారు. జిల్లాలో 58 పిఏసిఎస్ లకు సీడ్ లైసెన్స్, ఫర్టిలైజర్స్ లైసెన్స్ ఇచ్చేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ అనుబంధ శాఖలకు సంబంధించి ఐదు చొప్పున అగ్రిటెక్ స్టార్టప్ లను గుర్తించాలని ఆదేశించారు. ఆయా శాఖల పరిధిలో అమలవుతున్న కార్యక్రమాలకు సంబంధించి లక్ష్యాలపై కార్యచరణ ప్రణాళిక తయారు చేయాలన్నారు.

## పోషణ మాసోత్సవాలు



అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని మూడవ సెక్టర్ నందు పోషణ మాసోత్సవాల భాగంగా నూనెను వాడకంలో తగ్గించాలని, ఆహార పదార్థాల్లోనూ నూనె తక్కువగా తీసుకోవాలని గర్భవతులకు బాలింతలకు ప్రజలకు అవగాహన కల్పించిన సూపర్వైజర్ విజయలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ మంచి ఆహారాన్ని తీసుకుంటేనే తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని సూపర్వైజర్ విజయలక్ష్మి తెలిపారు. ఫాస్ట్ ఫుడ్ కు దూరంగా ఉండాలని అవగాహన కల్పించారు. చిరుధాన్యాలు, పాలు, గుడ్లు, ఆకుకూరలు, మునగాకు, రాగులు జొన్నలు, సజ్జలు. కొర్రలు. వంటి ఆహారము రోజు దినచర్యగా ఆహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్, కుమారి, సుభాషిని, శేషమ్మ, దివ్యభారతి, తదితరులు అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం



శింగనమల, మేజర్ న్యూస్ : ప్రజలకు సకాలంలో సంక్షేమ పథకాలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని టిడిపి నాయకులు తెలాయజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు సుపరిపాలనలో భాగంగా శింగనమలలోని 29వ రేషన్ షాపు పరిధిలో ఇంటింటికి తిరుగుతూ స్మార్ట్ రేషన్ కార్డులను ప్రజలకు పంపిణీ చేసినట్లు తెలియజేశారు. ప్రభుత్వం ప్రజలకు అతి చేరువగా రేషన్ ప్రజా పంపిణీ సులభతరం చేయాలని ఉద్దేశంతోనే క్యూఆర్ కోడ్ తో స్మార్ట్ రేషన్ కార్డులను రూపొందించి ప్రజలకు అందిస్తున్నదని తెలియజేశారు.ఇది మంచి ప్రభుత్వమని నాయకులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాసూలు చంద్రమోహన్, శంకరనారాయణ,జడేజా సచివాలయ సిబ్బంది,వీఆర్వో తాతయ్య, స్టోర్ డీలర్ శివ యాదవ్,శర్మాస్,శివా,ఎరికలప్ప తదితరులు పాల్గొన్నారు.

## అధునాతన హంగులతో గుత్తి బస్టాండ్‌ను నిర్మిస్తాం..

» మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా యండీ మాట్లాడుతూ గుత్తి ఆర్టీసి బస్టాండ్ ను చూశాక పూర్తి శిథిలం అయిందని బస్టాండ్ పునః నిర్మాణానికి ప్రభుత్వం కు ప్రతిపాదనలు పంపి త్వరలోనే నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. అంతేకాకుండా ప్రయాణికులకు టెక్నాలజీ సదుపాయాలు తదితర ఏర్పాట్లు చేసి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకుంటామని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి అధికారులు, ఉద్యోగులు, టీడీపీ సర్పంచ్ లింగమయ్య, రమేష్, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బెలుగుప్ప మండలంలో క్రొత్త స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీ

### పాల్గొన్న డిప్యూటీ తహసిల్దార్, టిడిపి నాయకులు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని శ్రీరంగాపురం, కాలువపల్లి, నరసాపురం, గుండ్లపల్లి గ్రామాలలో కొత్త స్మార్ట్ రైస్ కార్డులు డిప్యూటీ తహసిల్దార్ మధుసూదన్ రావు, టిడిపి నాయకులు గురువారం పంపిణీ చేయడం జరిగింది. అనంతరం అధికారులు, నాయకులు మాట్లాడుతూ గతములో రేషను కార్డుదారులకు పంపిణీ చేయబడిన రేషను కార్డుల స్థానములో ప్రభుత్వం క్రొత్తగా స్మార్ట్ రైస్ కార్డులను పంపిణీ చేస్తుందని, ఏటిఎం కార్డు పరిమాణంలో కార్డు ముందు వైపు రాష్ట్ర ప్రభుత్వ అధికారిక చిహ్నం, కుటుంబ పెద్ద చిత్రం, చౌక ధరల దుకాణం సంఖ్య, క్యూఆర్ కోడ్ వంటి సెక్యూరిటీ ఫీచర్స్ తో కొత్త స్మార్ట్ రైస్ కార్డులను రూపొందించడమైనది. క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే, కుటుంబానికి సంబంధించి తీసుకునే సరుకుల వివరాలన్నీ కనిపించేలా కార్డును రూపొందించడమైనది తెలిపారు. శ్రీరంగపురానికి 1100, కాలవపల్లికి 796, నరసాపురానికి 1433, గుండ్లపల్లి గ్రామానికి 565 స్మార్ట్ రైస్ కార్డులు రావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపినాయకులు, వీఆర్వోలు, స్టోర్ డీలర్లు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## పశువులకు ఉచిత గర్భ కోశ వ్యాధుల చికిత్సా శిబిరం

యాడికి, మేజర్ న్యూస్ : మండల పరిధి కోనుప్పలపాడు గ్రామం నందు గురువారం రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆంధ్ర ప్రదేశ్ పశుగణాభివృద్ధి సంస్థ పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గర్భ కోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 47 పశువులకు ఉచితంగా వైద్యంతో పాటు, పలు రకాల



వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. పశుగణాభివృద్ధి సంస్థ ఈవో మాట్లాడుతూ మన జిల్లాలో పశువులకు 90% ఖచ్చితముగా పుట్టే లింగ నిర్ధారిత వీర్యం ఉచితంగా అందుబాటులో ఉందన్నారు. లింగ నిర్ధారిత వీర్యమును రైతుల సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పశుగణాభివృద్ధి సంస్థ ఈవో వెంకటేష్, ఏడి ఖాదిర్ భాష, తాడిపత్రి వైద్యులు పద్మనాభం, సింగనమల వైద్యులు శ్రీకాంత్, పశు గణాభివృద్ధి సంస్థ ఎం సుబ్బారెడ్డి, విజయలక్ష్మి, పశు వైద్య సిబ్బంది, కొనుప్పలపాడు సర్పంచ్ రామలక్ష్మమ్మ, గ్రామ రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## 8వ రాష్ట్రీయ పోషణ మాస కార్యక్రమం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప ప్రభుత్వ వైద్యశాలలో 8వ రాష్ట్రీయ మాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ పెద్దన్న జనసేన మండల అధ్యక్షులు సుధీర్, మాజీ ఎంపీటీసీ కంచ రాముడు, డాక్టర్లు కార్తీక్ రెడ్డి, ప్రియాంక, డింపుల్ పాల్గొని సూపర్వైజర్ రమాదేవి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ముందుగా రాష్ట్రీయ పోషణ మాస కార్యక్రమం అందరి చేత ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ పిల్లల్లో ఉబకాయం రావడానికి కారణాలు గురించి తెలిపి అలాగే బాల్యంలో వచ్చే ఉబకాయాన్ని నివారించడానికి చిట్కాలు తెలిపారు. అలాగే పిల్లల యొక్క ఎదుగుదల కొలవడం, గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు ఆశ వర్కర్లు మహిళలు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై ఎస్సై లోకేష్ దాడులు



కంబదూరు, మేజర్ న్యూస్ : ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు గురువారం కంబదూరు మండలం గొల్లపల్లి గ్రామ శివారులో పేకాట స్థావరంపై ఎస్సై లోకేష్ దాడులు నిర్వహించారు. దాడులు నిర్వహించిన నేపథ్యంలో పేకాటడుతున్న ఎనిమిది మందిని అరెస్టు చేసి వారి నుండి 8మోటర్ బైకులు, 6 సెల్ఫోన్లు, రూ.15,500లు నగదు పట్టుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపినట్లు ఎస్సై లోకేష్ మీడియాతో మాట్లాడుతూ కంబదూరు మండలం వ్యాప్తంగా ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు పేకాట కావచ్చు మట్కా అల్లర్లు ఏలాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై లోకేష్ మీడియాకు తెలియజేశారు. కాబట్టి కంబదూరు మండల ప్రజలు ఈ విషయాలను గమనించి ఇలాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే (రౌడీషీటర్లు) తెస్తామని ఎస్ఐ లోకేష్ తెలియజేస్తున్నారు. కాబట్టి ఇలాంటి అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉంటూ సజావుగా కొనసాగాలని ప్రజలను ఎస్సై కోరారు.

## ఏకపక్షంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోండి

### జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన మురడి రైతులు



రాయదుర్గం, మేజర్ న్యూస్: రెవెన్యూ రికార్డుల ప్లాన్ కు వ్యతిరేకంగా, మాకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా పొలంలోకి వచ్చి, జేసీబీలతో పొలం మధ్యలో రస్తా ఏర్పాటు చేసి, ఏకపక్షంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ కు గురువారం ఫిర్యాదు చేసినట్లు మురడి గ్రామానికి చెందిన రైతు ఈశ్వర్ రెడ్డి, మురళీ మోహన్ రెడ్డి తెలిపారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం ఉన్న రస్తాను కాదని, పొలం మధ్యలో రస్తా వదలమని మా గ్రామానికి చెందిన కురుబ పరమేశ్వరప్ప లు రాజకీయనాయకుల ద్వారా ఒత్తిడి తెస్తున్నారని ఫిర్యాదు లో పేర్కొన్నట్లు తెలిపారు. అలాగే సంబంధిత సమస్య పరిష్కారం కోసం హైకోర్టును ఆశ్రయించినట్లు వారు ఫిర్యాదు లో పేర్కొన్నారు. కావున చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరినట్లు వారు తెలిపారు.

## నూతన కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఏపీ పంచాయతీ కార్యదర్శి సమాఖ్య నాయకులు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: జిల్లా నూతన కలెక్టర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ ను గురువారం ఆయనకార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీ కార్యదర్శుల సమాఖ్య నాయకులు మర్యాదపూర్వ కంగా కలిసి పుష్ప గుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీ కార్యదర్శుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు వర్ల శంకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాయి అరుణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు కమలాకర్, ప్రణీత్ కుమార్,వెంకటపతి రాజు,రామ్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఒరిజినల్ డాక్యుమెంట్లు పోయినవి

అనంతపురం జిల్లా అనంతపురం రూరల్ మండలం అక్కంపల్లి పంచాయతీ ఎన్.ఆర్.కాలనీకి చెందిన కే.శ్వేత తండ్రి కే వెంకటనారాయణ పేరు మీద రాచానపల్లి గ్రామ సర్వే నెం. 197-3 లో ఉన్న ప్లాట్ నెం.41కు సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్ నెం.9192/1990 పోయినవి. ఎవరికైనా సంబంధిత ప్లాట్ ఒరిజినల్ డాక్యుమెంట్లు దొరికినచో సెల్ నెం: 94915 79722 కు తెలియజేయగలరు.

## ఒరిజినల్ డాక్యుమెంట్లు పోయినవి

అనంతపురము జిల్లా అనంతపురం రూరల్ మండలం రాచానపల్లి పొలం ఎన్.ఆర్. కాలనీ చెందిన ఎన్.భీమరాజు తండ్రి లేట్ ఎన్. నారాయణరాజులకు చెందిన అదే గ్రామ పొలంలో సర్వే నెం. 196 లో రెండున్నర సెంట్ల ప్లాటుకు సంబంధించిన డాక్యుమెంట్ నెం.1458-1999 పోయినది. ఎవరికైనా సదరు ప్లాట్‌కు సంబంధించిన డాక్యుమెంట్లు దొరికినచో సెల్ నెం: 99663 66811 కు సంప్రదించగలరు.



# అనాథరైజ్డ్ లేఔట్లను రెగ్యులరైజ్ చేసుకోవాలి...

**ఎంఐజి లేఔట్లలో అభివృద్ధి పనుల వేగం పెంచండి**

**అహుడ చైర్మన్ టి సి వరుణ్, వైస్ చైర్మన్, జేసీ శివ నారాయణ శర్మ ఆదేశం**

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** అనంతపురం హిందూపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలో అక్రమంగా వెలసిన అనాథరైజ్డ్ లేఅవుట్లను అహుడ అనుమతులు తీసుకుని రెగ్యులరైజ్ చేసుకునేందుకు అవకాశం కల్పించాం. దీనిపై అధికారులు విస్తృతస్థాయి ప్రచారం కల్పించడంతోపాటు క్షేత్రస్థాయిలో పర్యటించి అనాథరైజ్డ్ లేఅవుట్ లను రెగ్యులరైజ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అహుడా చైర్మన్ టీసీ వరుణ్, వైస్ చైర్పర్సన్, జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ ఆదేశించారు. గురువారం అహుడ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో చైర్మన్, వైస్ చైర్మన్ లు అహుడా అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. పబ్లిక్ హెల్త్ ఆధ్వర్యంలో ఎం ఐ జి లేఔట్లలో అభివృద్ధి పనుల వేగాన్ని మరింత పెంచాలని సూచించారు. ఇప్పటికే కొన్ని టెండర్లను పిలిచామని, త్వరలోనే మరికొన్ని టెండర్లను ఆహ్వానించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఎక్కడ ఎలాంటి లోటుపాట్లకు అవకాశం ఉండకూడదని, ఆదర్శ అహుడాగా తీర్చిదిద్దేందుకు అందరూ సమష్టిగా పనిచేయాలని చైర్మన్ టి.సి.వరుణ్ సూచించారు. కార్యక్రమంలో అహుడ కార్యదర్శి రామకృష్ణ, ఈ ఈ దుశ్యంత్, ప్లానింగ్ ఆఫీసర్ ఇషాక్, జె పి ఓ హరీష్ చౌదరి, సర్వేయర్ శరత్, డిఇలు సరస్వతి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణదేవరాయ ఉద్యాన కళాశాలలో..

**ఘనంగా పల్లె రఘునాథ్ రెడ్డి జన్మదిన వేడుకలు**



**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి, విద్యావేత్త డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. అనంతపురం శ్రీకృష్ణదేవరాయ ఉద్యాన కళాశాలలో అసోసియేట్ డాక్టర్ ఎన్ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లె రఘునాథ్ రెడ్డికి అసోసియేట్ డాక్టర్ నారాయణరెడ్డి, బోధన బోధనేతర సిబ్బంది జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## బిజెపిలో యువత చేరిక



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** బిజెపి సిద్ధాంతాలకు సిద్ధాంతాలకు, దేశ సమగ్రాభివృద్ధే పరమావదిగా అహర్నిశలు కృషీ చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ పాలన దక్షతకు ఆకర్షితులై నగరానికి చెందిన అనిల్ , మిత్ర బృందం ప్రమోద్, సోమనాథ్, పృథ్వీ రాజ్, తిరుమల కొండలు యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు రైజింగ్ రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్ సమక్షంలో గురువారం బిజెపిలో చేరారు. యువతకు బిజెపి కండువాలను వేసి సాధారంగా పార్టీలోకి కొనకొండ్ల రాజేష్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాలు భారత్ వైపు చూసేలా ప్రధాని నరేంద్ర మోడీ దేశంలో పాలన అందిస్తున్నారని కొనియాడారు. మోడీ ముందుచూపు పాలనతోనే దేశం అభివృద్ధి, సంక్షేమంలో దూసుకుపోతుందని కొనియాడారు. బిజెపిలో చేరిన యువత పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన సూచించారు.





# అంతన్నారు.. ఇంతన్నారు.. చివరికి తుస్సుమన్నారు..

**హైడ్రాలిక్ పార్కింగ్ కాస్త దూస్ పటాక్ పార్కింగ్ అయింది**

**40 లక్షల నిధులు ఏమయ్యాయి**

**ఉన్నతాధికారుల మాయాజాలమా లేక మాయా మంత్రమా**

**అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అంతా గోప్యం**

**అనంతపురం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో 40 లక్షల నిధులతో ఆహా ఓహో ప్రపంచంలోనే ఎక్కడా లేని ప్రభుత్వ ఆసుపత్రికి హైడ్రాలిక్ పార్కింగ్ వచ్చింది నిర్మించి చరిత్రలో నిలుస్తామని అంత అన్నారు ఇంత అన్నారు చివరికి తుస్సుమన్నారు. ప్రభుత్వ సరోజన ఆసుపత్రిలో ముఖ ద్వారానికి అత్యంత సమీపంలో నలభై లక్షల భయంతో హైడ్రాలిక్ పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నామని గతంలో ఉన్నతాధికారి కనుసన్నలలో ఇటీవల బాధ్యతలు స్వీకరించిన మరో అధికారి నేతృత్వంలో పెద్ద ఎత్తున పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నామని ప్రగల్బలు పలికారు. కానీ చివరకు హైడ్రాలిక్ పార్కింగ్ లేదు పుట్టగోసి పార్కింగ్ లేదు తుస్ పటాక్ పార్కింగ్ ఏర్పాటు చేసి ఇలా చేతులు దులుపుకుంటున్నారు. దీనికి పెద్ద ఎత్తున ప్రచారం చేసి నిధులు దారి మళ్ళించారని తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి ఇటీవల కేటాయించిన 40 లక్షల వ్యయం హైడ్రాలిక్ పార్కింగ్ ఏమైందని పెద్ద ఎత్తున ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. గతంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వచ్చిన అనేక నిధులను తప్పుదోవ పట్టించి ఏకంగా కొందరు ఉన్నతాధికారులు తమ వాటాలను పంచుకున్నారని తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అదే తరహాలో మళ్లీ ప్రస్తుతం హైడ్రాలిక్ పార్కింగ్ కాస్త మామూలు పార్కింగ్ గా మారుతున్న నేపథ్యంలో ఆ నిధులు గోల్మాల్ చేశారా అంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**ఓ ఉన్నతాధికారి ఓవరాక్షన్**

ప్రపంచంలో దేశ చరిత్రలో ఎక్కడా లేని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి 40 లక్షల వ్యయంతో హైడ్రాలిక్ పార్కింగ్ వచ్చిందని ఆసుపత్రికి సంబంధించిన ఉన్నతాధికారి ఓవరాక్షన్ చేశారు. కానీ ప్రస్తుతం ఎలాంటి హైడ్రాలిక్ పార్కింగ్ ఏర్పాటు చేయకుండా కేవలం రేకులతో పార్కింగ్ ఏర్పాటు చేయడంపై సర్వత్రా విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఇందులో ప్రధానంగా నిధులు దారి మళ్ళించారా అన్నట్లు విమర్శలు వస్తున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధికి సంబంధించి వచ్చిన నిధులు పెద్ద ఎత్తున గోల్మాల్కు పాల్పడ్డారని విమర్శిస్తున్నారు.

# రైతులను ఇబ్బంది పెట్టొద్దు!

▸▸ మొదటి పేజీ తరువాయి

విలేకరులతో మాట్లాడుతూ పొలం గట్టు రస్తా వివాదంపై గంగప్ప మాట్లాడుతూ దాదాపు 500 ఎకరాలకు పైగా రైతులు భూములు ఉన్నాయని, ఈశ్వర్ రెడ్డి పొలంలో మాత్రమే నూరు మీటర్ల పోయే దారిని అడ్డుకుంటున్నాడని ఇది ఎంతవరకు సమంజసం అని? సర్పంచ్ గంగప్ప ప్రశ్నించాడు? ఈ నేపథ్యంలోనే ఒక్క రైతు కోసం 70 మంది రైతులు పంట పొలాలు పెట్టుకోకుండా వేచి చూడాల్సిన దుస్థితి నెలకొందని తాము కూడా పై అధికారులకు ఫిర్యాదు చేసి రైతులు తరఫున పోరాటం చేస్తామని సర్పంచ్ గంగప్ప దుయ్యబట్టారు.. **శివారెడ్డి రైతు :** ఎన్నో సంవత్సరాల నుంచి ఈశ్వర్ రెడ్డి పొలంలోనే దారి ఉండేదని ఆయన దౌర్జన్యంతో నాలుగు సంవత్సరాల నుంచి మేము పంట పొలాలు పెట్టుకోకుండా ఉన్నామంటూ శివారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన పొలంలో పోయేది కేవలం నూరు మీటర్లు తప్ప ఎక్కువ పోదని. ఒక్క రైతు కోసం 70 మంది రైతులు ఇబ్బంది పడాల్సిన



పరిస్థితి నెలకొందని శివారెడ్డి దుయ్యపట్టారు.లి . అనంతరం శివారెడ్డి అనే రైతు మాట్లాడుతూ వైసిపి పార్టీలోనే ఇప్పటివరకు ఉంటూ తమ ఓటు కూడా వైసిపికి వేశానని, అలాంటిది ఈశ్వర్ రెడ్డి కూడా తెలుసు అని, రైతుల పైన దౌర్జన్యం చేయడం ఈశ్వర్ రెడ్డికి తగుదని శివారెడ్డి హెచ్చరించారు.. నిన్న ఎమ్మార్వో ఆదేశాల మేరకు రైతుల జెసిపితో దారిని ఏర్పరచుకోగా, ఈశ్వర్ రెడ్డి సాయంత్రానికి ఒడ్డు వేయించినట్లు దీంతో రైతులు ఆగ్రహ వేషాలు వెల్లువెత్తాయి... ఇప్పటికైనా అధికార యంత్రాంగం స్పందించి రైతులకు న్యాయం చేయాలని సర్పంచ్ గంగప్ప శివారెడ్డి పేర్కొన్నారు.. కార్యక్రమంలో ఎంపీటీసీ తలారి గంగాధర్, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దొంగ ఓట్లకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం

▸▸ మొదటి పేజీ తరువాయి

గురువారం స్థానిక రోడ్లు భవనాల అతిథి గృహంలో వై మధుసూదన్ రెడ్డి నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ శ్రేణులతో కలిసి మాట్లాడారు. ఏఐసీసీ ఆదేశాల మేరకు కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ న్యాయకత్వంలో ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా దొంగ ఓట్లకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఓటు చోరీపై వచ్చేనెల 15వ తేదీ వరకు సంతకాల సేకరణ చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ ఉద్యమానికి రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల సంఘం పై ఉందని గుర్తు చేశారు. ఎన్నికలు స్వేచ్ఛగా నిష్పక్షపాతంగా నిర్వహించాల్సిన ఎన్నికల సంఘం దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేతిలో బందీ అయిందని విమర్శించారు. చాలా చోట్ల భాజపాకు వ్యతిరేకంగా ఉన్న వారి ఓట్లను తొలగించి, వారికి అనుకూలమైన దొంగ ఓట్లను నమోదు చేసిందన్నారు. దేశవ్యాప్తంగా మోడీ ప్రభుత్వాన్ని విమర్శించే నాయకులపై సిబిఐ, ఈడి,




ఆదాయానికి మించి ఆస్తుల కేసులపేరుతో దాడులు చేయిస్తున్నట్లు మండిపడ్డారు. దేశవ్యాప్తంగా ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు భారత ఎన్నికల కమిషన్ స్వేచ్ఛాయుత వాతావరణం కల్పించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఈ పోరాటాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతోందని, ఈ ప్రజా ఉద్యమానికి అన్ని వర్గాల ప్రజలు తమ వంతు మద్దతు ప్రకటించి సహకరించాలని ఈ సందర్భంగా కోరుతున్నట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వై మధుసూదన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సోనియా సీనా, అబ్బాస్, బ్యాళ్ల ప్రసాద్, సుధాకర్, షోయబ్, ఆలం నవాజ్, బొజ్జప్ప, చంద్ర, రమేష్, వడ్డే శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పల్లె రఘునాథ్ రెడ్డి జన్మదిన వేడుకలు

**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని స్వామి వివేకానంద కళాశాలలో గురువారం శ్రీ బాలాజీ ఎడ్యుకేషనల్ సొసైటీ కరస్పాండెంట్, సెక్రెటరీ మాజీ మంత్రి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైట్ కాలేజ్ ప్రిన్సిపల్ బాబా సమీర్ మాట్లాడుతూ విద్యారంగంలో 32 సంవత్సరాలుగా పల్లె రఘునాథ్ రెడ్డి చేసినటువంటి కృషి, తెలుగుదేశం పార్టీ గవర్నమెంట్ లో మంత్రిగా, విద్యారంగంలో ఆయన తీసుకొచ్చిన మార్పులు గురించి విద్యార్థిలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థి, విద్యార్థినులు పాల్గొన్నారు.



## మొక్కలు నాటిన మున్సిపల్ చైర్ పర్సన్



**కదిరి, మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ లో భాగంగా స్వచ్ఛహిత కార్యక్ర మాన్ని కదిరి శాసన సభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ సూచన మేరకు గురువారం 5వ వార్డులోని మున్సిపల్ పార్క్ లో నాటే కార్యక్రమాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ కె ఎస్ దిల్షాదున్నిసా బహావుద్దీన్, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీమతి ఎన్ పర్వీన్ భాను నాటి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ హరిత ఆంధ్రప్రదేశ్ గా మార్చే దానికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి కి ప్రతి ఒక్కరూ సహకరించాలని ,అందులో భాగంగానే ఈరోజు స్వచ్ఛత కార్యక్రమం పర్యావరణాన్ని పరిరక్షించే విధంగా చెట్లు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ప్లాస్టిక్ రహిత సమాజాన్ని ఏర్పాటు చేయాలని దాన్ని తరిమికొట్టే దానికి చర్యలు చేపట్టాలని మన పరిసరాలను మనమే శుభ్ర పరుచు కోవాలని కోరారు. ఈ సందర్భంగా స్వచ్ఛ్ ఆంధ్ర కొరకు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ వైస్ చైర్మన్లు సేగు సుధారాణి బాబయ్య, రాజశేఖర్ ఆచారి, తెలుగుదేశం పార్టీ నాయకులు కె ఎస్ బహావుద్దీన్, మున్సిపల్ కౌన్సిలర్లు కిన్నెర కళ్యాణ్ కుమార్, బండారు మురళి, మహబూబ్ బాషా, ఉట్టి ఓం ప్రకాష్, నాసిర్, షానవాజ్, రాజు,5 వ వార్డ్ ఇంచార్జ్ ఇమ్రాన్, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, సచివాలయ సిబ్బంది మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తే
# చట్టపరమైన చర్యలు
### హెచ్చరించిన అర్బన్ సీఐ జయానాయక్



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** ప్రభుత్వ ఆదేశాల మేరకు స్థానిక అవసరాల నిమిత్తం ఇసుకను ఉచితంగా పొందవచ్చు. అలా కాకుండా ఇదే అదనుగా భావించి, అక్రమంగా కర్ణాటక రాష్ట్రానికి తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని అర్బన్ సీఐ జయానాయక్ హెచ్చరించారు. స్థానిక ఉడేగోళం క్రాస్ వద్ద సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ చేస్తున్న సమయంలో నిబంధనలను అతిక్రమించి, ఎలాంటి అనుమతులు, సరైన రికార్డులు లేకుండా ఇసుక తరలిస్తున్న 10 ట్రాక్టర్లను పట్టుకుని గురువారం సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఇసుక రవాణా చేస్తున్న డ్రైవర్లకు, ట్రాక్టర్ యజమానులకు రవాణా చేస్తున్న సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పోలీస్ స్టేషన్లో వివరించారు. ఇసుక రవాణా చేస్తున్న సమయంలో తార్పాలిన్లు తప్పనిసరిగా కప్పాలని, ఎక్కువ కాలం ఒకేచోట డంపింగ్ చేసినట్లు తెలిస్తే సీజ్ చేస్తామని, అలాగే కర్ణాటకకు ఇసుక తరలించినట్లు తెలిస్తే చట్టపరమైన చర్యలకు ఉపక్రమిస్తామని ఆయన హెచ్చరించారు. అనంతరం సీజ్ చేసిన 10 ఇసుక ట్రాక్టర్లను తగు చర్యల నిమిత్తం తహసీల్దార్ కు అప్పగించినట్లు సీఐ తెలిపారు. అలాగే అక్రమంగా డంపింగ్ లు చేయకుండా వేపరాల ,జుంజురాంపల్లి పరిధిలోని వేదావతి నదిలో తనిఖీలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

## కదిరి విద్యార్థుల అద్భుత ప్రతిభ



**కదిరి, మేజర్ న్యూస్ :** ఈనెల 13,14,15 వ తేదీలలో క్రీడా రంగం లో కదిరి విద్యార్థులు అద్భుత ప్రతిభను ప్రదర్శిస్తూ వరుస విజయాలను సొంతం చేసుకుంటున్నారు.జి.కె.ఎం.ఏ.ఎస్ నేషనల్ కరాటే ఛాంపియ న్షిప్‌లో కదిరి ప్రాంతా నికి చెందిన పాఠశా లల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో పతకాలు సాధించి కదిరి కీర్తిని దేశవ్యాప్తంగా ప్రతిష్ఠాత్మకంగా నిలిపారు. పట్టణ సమీపంలో ఉన్న బ్లూ మూన్ పాఠశాల, కళాశాల విద్యార్థినిలు సిరి, నికిత కటా, కుమ్మితే విభాగాల్లో పోటీ పడి రెండు బంగారు పతకాలు, రెండు వెండి పతకాలు సాధించారు. పావని బంగారు పతకం, మనోహర్ బంగారు పతకం, విష్ణువర్ధన్ వెండి పతకం, జగదీష్ బ్రాంజ్ పతకం సాధిం చి పాఠశాల గర్వకార ణులయ్యారు. ఎస్.జి.ఎఫ్.ఐ ఆధ్వ ర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఫెన్సింగ్, రైఫిల్ షూటింగ్, కరాటే పోటీలలో కూడా బ్లూ మూన్ విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. ఫెన్సింగ్ విభాగంలో ఇప్పి, షాబర్, ఫైల్ జట్టు ఈవెంట్స్‌లో ప్రతిభ కనబరిచి విష్ణు, మనోహర్, పావని, వెన్నెల రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. రైఫిల్ షూటింగ్ విభాగంలో విష్ణువర్ధన్ రాష్ట్రస్థాయి ఎంపికయ్యాడు. బ్లూ మూన్ స్కూల్ చైర్మన్ మంచి శివశంకర్ మాట్లాడుతూ: "ఫెన్సింగ్, రైఫిల్ షూటింగ్, కరాటే వంటి క్రీడలు విద్యార్థులలో క్రమశిక్షణ, ఏకాగ్రత, ధైర్యాన్ని పెంచే క్రీడలు అంటూ అభినందించారు. ఈ విజయోత్సవంలో ప్రధానోపాధ్యాయులు మాధవ రెడ్డి, సురేందర్ రెడ్డి, పి.ఈ.టీ రామాం జుల రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని విజేతలను అభినందించారు.

## కాలువలపై అక్రమ కట్టడాలు
# వెంటనే తొలగించండి



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాల మేరకు పట్టణంలో పులమితి రోడ్డు, లక్ష్మీపురం నందు వార్డు పర్యటనలో మునిసిపల్ చైర్ పర్సన్ డిఈ రమేష్ కుమార్, మునిసిపల్ కమిషనర్ మల్లికార్జున, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు శ్రీనివాసులు, వీరయ్య, బాలాజీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పులమితి రోడ్డు, లక్ష్మీపురం వీధి వీధి తిరిగి రోడ్లు, కాలువలు, శానిటేషన్, స్ట్రీట్ లైటింగ్, నీటి సమస్యలను పరిశీలించాము. త్వరలోనే నూతన రోడ్లు, కాలువలు, స్ట్రీట్ లైటింగ్, మరియు నీటి సమస్యలను త్వరితగతిన పూర్తి చేస్తామని, చాలా చోట్ల కాలువల పైన అక్రమ కట్టడాల ఉండడం వలన కాలువలోని నీరు అక్కడిక్కడే నిలిచిపోయి కాలువ నీరు రోడ్లపైకి రావడం వలన ప్రజలందరూ అనారోగ్యానికి గురవుతున్నారని, అందువలన అక్రమ కట్టడాలను తొలగిస్తే కాలువలోని సిల్ట్ ను తొలగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు ప్రెస్ వెంకటేష్, కౌన్సిలర్ దుర్గా మంజుల, టీడీపీ నాయకులు దుర్గా నవీన్, లింగప్ప, ఐటిడిపి శ్రీనివాసులు, సునీల్, టైలర్ గంగాధర్, దుర్గా నాని, మల్లికార్జున, రఫీక్, శివ గోవింద, శ్రీనివాసులు, సచివాలయం సిబ్బంది మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## నేడు పెనుకొండకు తరలిరండి..
### వైకాపా మండల కన్వీనర్ త్రిలోక్నాథ్



**అమరాపురం మేజర్ న్యూస్ :** రాష్ట్ర వైకాపా అధినేత. మాజీ ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిరసిస్తూ నేడు శుక్రవారం విద్యార్థి, యువజన విభాగాల ఆధ్వర్యంలో పెనుకొండకు నాయకులు కార్యకర్తలు తరలిరావాలని వైకాపా మండల కన్వీనర్ త్రిలోక్నాథ్ తెలిపారు.చలో మెడికల్ కాలేజ్ పేరుతో పెనుకొండ లో ఉన్న మెడికల్ కాలేజ్ దగ్గర శాంతియుతంగా పెద్ద ఎత్తున వెళ్లి, వాస్తవ పరిస్థితులను మీడియా మిత్రుల ద్వారా ప్రజలకు వివరించే కార్యక్రమం జరుగునని కావున వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు నేడు ఉదయం 10 గంటలకు పెనుకొండలో మడకశిర రోడ్డు నందు గల మెడికల్ కాలేజ్ దగ్గరకు రావలసిందిగా ఆయన కోరారు.

## మన డబ్బులు - మన లెక్కలు కార్యక్రమం



**తనకల్లు మేజర్ న్యూస్:** చౌడేశ్వరి మండల సమాఖ్య పరిధిలో గురువారం మన డబ్బులు - మన లెక్కలు కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని పురవీధులలో మహిళలతో కలిసి ర్యాలీ, అవగాహన కార్యక్రమంగా నిర్వహించారు. సీఈఓ కరుణ రూపొందించిన ప్రత్యేకమైన యాప్ ఉపయోగాల గురించి పీడీ నరసయ్య ఆదేశాల మేరకు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏపిఎం జయంతి మాట్లాడుతూ మహిళల ఆర్థిక లావాదేవీల్లో పారదర్శకతతో పాటు బాధ్యతాయుతమైన ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చెందడంతో పాటు ప్రతి మహిళా సంఘం ద్వారా తీసుకున్న రుణాలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని పారదర్శకంగా అందించ డం ఈ యాప్ ముఖ్య ఉద్దేశమని ఆమె తెలిపారు. సంఘం సభ్యులు ఎటువంటి రుణాలు తీసుకున్నా వాటి మొత్తం చెల్లించాల్సిన పైకము, ఎన్ని రోజుల్లో చెల్లించాలన్న వివరాలు వాయిస్ మెసేజ్ రూపంలో వారి మొబైల్‌కి చేరుతా యని వివరించారు.ఈ వినూత్న యాప్ రూపొందించినందుకు సీఈఓ కరుణను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రశంసించారని జయంతి అన్నారు. ఈ కార్యక్రమంలో సీసీ ప్రవీణ్‌కుమార్, యాని మేటర్లు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దొన్నికోటలో యూరియా పంపిణీ



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** మండలం పరిధిలోని దొన్నికోట కురుమాల గ్రామ పంచాయతీ లోని రైతులకు టోకెన్ పద్ధతిలో ప్రభుత్వం నుంచి వచ్చిన యూరియాను గురువారం మండల వ్యవసాయ శాఖ అధికారి అబ్దుల్ హక్, అగ్రికల్చర్ అసిస్టెంట్ లు అజయ్ కుమార్ నాయక్ ,ఏ ఈఓ వెంకటరంగా చారి తదితరుల ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. రైతులు యూరియా తీసుకున్నవారు పంట పొలాలలో మోతాదుకు మించి వాడకూడదని నానో యూరియా వాడడం వలన పంటలు అధిక దిగుబడులు సాధించవచ్చును తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు సాధించవచ్చున్నారు. ఈనెల 30 లోపు ఈ పంట నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేసుకోవాలని రైతులు కోరారు.

## ప్రతి విద్యార్థిని మార్షల్ ఆర్ట్
## జూడోలో శిక్షణ కలిగి ఉండాలి
### ఎంఈఓ రమణప్ప



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** ప్రపంచ స్థాయిలో మార్షల్ ఆర్ట్ గా గుర్తిం పు పొందిన జూడో క్రీడ ద్వారా ప్రతి విద్యార్థిని ఉన్నత స్థాయికి చేరుకోవాలని జూడో శిక్షణ ద్వారా క్రీడతో పాటు ఆత్మరక్షణ పెంపొందుతుందని ఎంఈఓ రమణప్ప తెలిపారు గురువారం స్థానిక ప్రభుత్వ బాలి కోన్నత పాఠశాల విద్యార్థులకు ప్రథమంగా ప్రారంభిం చిన జూడో శిక్షణా శిబిరాల్లో ఆయన పాల్గొన్నారు. ఆత్మ రక్షణ క్రీడగా ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందిన జూడో ద్వారా చిన్నారులలో ఆత్మస్థైర్యం పెరుగు తుందని, ఆత్మరక్షణకు ఉపయోగపడుతుందని, ఈ క్రీడలో ప్రావీ ణ్యం పొంది తమ ప్రతిభ చాటుకున్న ప్రపంచ స్థాయిలో గుర్తింపు సాధించే అవకాశం ఉందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. మానసిక శారీరక దృఢత్వంతో పాటు ఆత్మరక్షణకు జూడో ఎంతో ఉపయో గపడుతుందని, ప్రతి విద్యార్థిని పాఠశాల స్థాయి నుండి ఈ క్రీడలో శిక్షణ పొందా లన్నారు. ఈ క్రీడ ద్వారా ఏకాగ్రత క్రమశిక్షణ లభిస్తుంది అన్నారు. ఈ కార్యక్ర మంలో ప్రధానోపాధ్యా యురాలు రమాదేవి, పిడి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సచివాలయాల్లో ప్రతి శుక్రవారం గ్రీవెన్స్

**తనకల్లు మేజర్ న్యూస్:** మండలంలోని ప్రతి గ్రామ సచివాలయం లో ప్రతి శుక్రవారం ఉదయం 9 గంటలకు ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమాలు నిర్వహించ నున్నట్లు తహసీల్దార్ షాబుద్దీన్ ఓ ప్రకటన లో తెలిపారు.గ్రామాల ప్రజలు తమ సమస్య లపై అర్జీలు సమర్పించుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు విస్తృతంగా వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## విద్యలోనే కాదు.. క్రీడల్లోనూ డిగ్రీ విద్యార్థుల రాణింపు



**కదిరి, మేజర్ న్యూస్:** పట్టణంలోని జికెఎం ఎస్ నేషనల్ కరాటే ఛాంపియన్షిప్‌లో గురువారం కదిరి ప్రాంతానికి చెందిన విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి లో కదిరికి కీర్తి ప్రదేశంలో సాధించిపెట్టారు. పట్టణ సమీపంలో ఉన్న బ్లూ మూన్ కళాశాల విద్యార్థినిలు సిరి, నికిత కటా, కుమ్మితే విభాగాల్లో పోటీ పడి రెండు బంగారు పతకాలు, రెండు వెండి పతకాలు సాధించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంచి శివ శంకర్ హాజరై మాట్లాడుతూ ఇలాంటి విజయాలు విద్యార్థుల కృషి, క్రమశిక్షణ, శిక్షకుల నిబద్ధతకు ప్రతీక. కదిరి ప్రాంతం నుంచి మరిన్ని జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులు వెలుగులోకి రావాలని ఆశిస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ మనోహర్, పి.డి. రాఘవ రెడ్డి, కరాటే మాస్టర్ షేక్షావలి పాల్గొన్నారు.

# ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవాలు

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ఐసిడియస్ ఆధ్వర్యంలో నెల రోజుల పాటు మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లుగా అధికారులు తెలిపారు. ఈ నెల 17వ తేదీ నుండి అక్టోబర్ 16 వరకు జరిగే పోషణ మాసోత్సవాల సందర్భంగా గోరంట్ల మండలంలోని అన్ని అంగన్వాడి కేంద్రాలలో పోషణ మాసోత్సవాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా గోరంట్ల పట్టణంలోని గోరంట్ల2, గోరంట్ల5, మరియు చౌడేశ్వరి కాలనీ అంగన్వాడీ కేంద్రాలలో జరిగే పోషణ మాసోత్సవాలు కార్యక్రమానికి ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగరాణి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆమె తల్లులను ఉద్దేశించి మాట్లాడుతూ గురువారం థీమ్ ఊబకాయం – పిల్లల వయస్సుకు, ఎత్తుకు తగిన బరువు కంటే ఎక్కువగా ఉండడాన్ని పిల్లల్లో ఊబకాయం అంటారు. పిల్లల్లో ఊబకాయం రావడానికి కారణాలు ఎక్కువగా జంక్ ఫుడ్స్, సాఫ్ట్ డ్రింక్స్, స్వీట్స్ తినడం, శారీరక శ్రమ లేకపోవడం, పిల్లలు ఆటలకు బదులు మొబైల్ ఫోన్, టీవీ, వీడియో గేమ్స్ ఎక్కువగా చూడడం, బాల్యంలో వచ్చే ఊబకాయాన్ని నివారించడానికి చిట్కాలు పిల్లలకు ఆహార అలవాట్లు మార్చాలి, పండ్లు, కూరగాయలు తీసుకోవాలి, తక్కువ ఆయిల్ ఫుడ్, జంక్ ఫుడ్ తగ్గించాలి, అలాగే ఆహారంలో చెక్కెర, నూనె వినియోగం తగ్గించాలి. ప్రతిరోజు వ్యాయామం శారీరక శ్రమ చేయించాలి, ఆటలు అవుట్ డోర్ గేమ్స్/ స్కిప్పింగ్/సైక్లింగ్ చేయించాలి, పిల్లలు



తినేటప్పుడు టీవీ, మొబైల్ ఫోన్ గేమ్స్ చూసేది తగ్గించాలని తల్లులకు అవగాహన కల్పించారు. అలాగే అంగన్వాడి కార్యకర్తలకు కొన్ని సూచనలు చేశారు. బి ఎం ఐ స్క్రీనింగ్ అనగా బాడీ మాస్ ఇండెక్స్ పిల్లల యొక్క ఎదుగుదల కొలవడం, ప్రతి అంగన్వాడీ కేంద్రంలో ఈరోజు చేయవలసిన యాక్టివిటీ పిల్లల వయస్సుకు ఎత్తు, బరువు సరిగా ఉన్నాయా లేదా కొలత వేసి చెక్ చేయడం, మీ అంగన్వాడీ కేంద్రంలో ఎంతమంది పిల్లలు అండర్ వెయిట్, నార్మల్/ఓవర్ వెయిట్/ఒబెసి – ఉబకాయం లో ఉన్నారు రిజిస్టర్ లో నోట్ చేసుకోండి అని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు నిర్మల, నాగమణి, అయేషా బాను, తల్లులు పాల్గొన్నారు...

# మహిళలు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**-సర్పంచ్ మిడతల శినయ్య**

**రాప్తాడు మేజర్ న్యూస్ :** మహిళలు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సర్పంచ్ మిడతల శినయ్య అన్నారు . గురువారం మండల పరిధిలోని గొందిరెడ్డిపల్లి గ్రామంలో ప్రాథమిక వైద్యాధికారి శివకృష్ణ ఆధ్వర్యంలో ఆరోగ్యవంతమైన స్త్రీ శక్తివంతమైన కుటుంబం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ మిడతల సీనయ్య, ఎంపీటీసీ జాఫర్లు హాజరయ్యారు . ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంత మహిళలకు వైద్యాధికారులు ప్రత్యేక వైద్య చికిత్సలు నిర్వహించారు గర్భిణీ స్త్రీలకు బీపీ , షుగర్ , రక్త పరీక్షల నిర్వహించి స్కానింగ్ లకు రెఫర్ చేశారు 90 మందికి వైద్య పరీక్షలు నిర్వహించామని వైద్య అధికారులు తెలిపారు అనంతరం సర్పంచ్ శినయ్య మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల కోసం ప్రత్యేక వైద్య సేవలు నిర్వహించడం సంతోషదగ్గ విషయం అని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని



వైద్యుల సలహాలు సూచనలు పాటించాలని తెలిపారు . పౌష్టికాహారం ప్రతిరోజు తీసుకోవాలని కుటుంబంలో మహిళ ఆరోగ్యంగా ఉంటే కుటుంబం మొత్తాన్ని ఆరోగ్యంగా ఉండేలా చేస్తుందని అన్నారు అదేవిధంగా వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు మన చుట్టూ ఉన్న ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులకు ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది , ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్జీవో హోమ్‌లో ఫ్రెండ్స్ షటిల్ టోర్నమెంట్



**ధర్మవరంటౌన్ మేజర్ న్యూస్:**పట్టణంలోని ఎన్జీవో హోం లో ఈనెల 26వ తేదీ నుండి 28వ తేదీ వరకు మూడు రోజులు పాటు ఫ్రెండ్స్ సెటిల్ టోర్నమెంట్ను నిర్వహిస్తున్నట్లు బిజెపి జిల్లా కార్యదర్శి డోలా రాజారెడ్డి, ఎన్జీవో హోం అధ్యక్షులు పెనుబోలు శంకర్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర మంత్రి సత్యకుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ టోర్నమెంట్ను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కావున ధర్మవరం నియోజకవర్గంలో ఉన్నటువంటి షటిల్ క్రీడాకారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని తెలిపారు. ఈ టోర్నీలో పాల్గొని ప్రతి ఒక్కరికి మూడు రోజులు పాటు ఉదయం టిఫిన్ సౌకర్యం కల్పిస్తానని తెలిపారు. ఈ టోర్నీలో పాల్గొనే జట్లు ఎంట్రీ ఫీజు రూ. జి300 ఈనెల 24వ తేదీ లోపు చెల్లించాలన్నారు. ఈ టోర్నమెంట్ ఉదయం 6.గంటల నుంచి సాయంకాలం 4.గంటల వరకు నిర్వహించబడును అని తెలిపారు. విజేతలకు సత్యసాయి జిల్లా బిజెపి జిల్లా కార్యదర్శి డోలా రాజారెడ్డి అన్ని బహుమతులు విరాళంగా అందజేస్తున్నారు అన్నారు. మొదటి బహుమతి రూ.10,000 రెండవ బహుమతి రూ. 7,000, మూడవ బహుమతి రూ.5,000, నాలుగవ బహుమతి రూ.3,000 నగదు బహుమతులు ఉంటాయని తెలిపారు.

## మహిళలు ఆరోగ్యంగా ఉండాలన్నదే లక్ష్యం

**వైద్యాధికారి డాక్టర్ తేజస్వి, డాక్టర్ సర్దార్ వలి**

**వజ్రకరూర్, మేజర్ న్యూస్ :** మహిళలు సంపూర్ణ ఆరోగ్యం కలిగి ఉండాలన్న గొప్ప



సంకల్పంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వస్థ నారి స్వశక్త పరివార అభియాన్ కార్యక్రమాన్ని తీసుకొచ్చిందని, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి డాక్టర్ తేజస్వి, డాక్టర్ సర్దార్ వలి తెలిపారు. గురువారం వజ్రకరూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కొనకొండ్ల ఉప కేంద్రంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ వైద్య శిబిరాల్లో సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ రెండు వరకు జరిగే ఈ వైద్య పరీక్షలను ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. తల్లి బిడ్డ ఆరోగ్య సంరక్షణకు, గర్భిణులకు పరీక్షలు, టీకాలు వేయడం, రక్తహీనత, పోషకాహారం పై అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. మధుమేహం, రక్తపోటు, నోటి, రొమ్ము, గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ల నిర్ధారణకు ఉచిత పరీక్షలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక వైద్యులు డాక్టర్ లలిత, డాక్టర్ శివాని కిశోర బాలికలకు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ఎలాంటి పౌష్టికాహారం తీసుకోవాలన్న విషయాల పట్ల అవగాహన కల్పించారు. హాజరైన మహిళలకు రక్తపోటు, షుగర్, క్యాన్సర్ తదితర పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ సత్యనారాయణ, సూపర్వైజర్లు నాగ శంకర్, సుశీల, సీనియర్ ఎన్ఎం ఎన్. పద్మావతి ఎం ఎల్ హెచ్ పి లు లక్ష్మీకాంతమ్మ, బాల చౌడేశ్వరి, అనురాధ, శ్రావణి, సచివాలయ ఏఎన్ఎం లు కోమల, మీనుగ పద్మావతి, ఆశా కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కంటి పరీక్షలు

**తాడిమర్రి మేజర్ న్యూస్ :** మండలంలో దాడితోట , కునుకుంట్ల జెడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత కంటి పరీక్ష శిబిరం



నిర్వహించారు. ఈ శిబిరంలో పాఠశాలలోని 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఉన్న దాదాపు 100 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది, ఆప్తాల్మాలజిస్టులు ఉరుకుందప్ప పర్యవేక్షించారు. చాలామంది విద్యార్థులకు దూరపు చూపులో లేదా దగ్గర చూపులో సమస్యలు ఉన్నట్లు గుర్తించారు. ప్రస్తుతం మొబైల్ ఫోన్లు, కంప్యూటర్ల వినియోగం పెరగడం వల్ల కంటి సమస్యలు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ముందుగానే జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది రామ్ కుమార్, జానకి రామ్, హర్ష వర్ధన్, ఆశా కార్యకర్తలు.పాల్గొన్నారు

## పౌష్టికాహార మాస ఉత్సవం

**చెన్నె కొత్తపల్లి మేజర్ న్యూస్** మండలంలోని ప్యాదిండి గ్రామంలో గురువారం అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార మాసోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రశాంతి మాట్లాడుతూ చక్కెర, నూనె తక్కువ



మోతాదులో వాడటం గురించి తెలియజేశారు. పిల్లలు పౌష్టికాహారం తీసుకోవడం పట్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు ప్రసన్న, సరిత, ఆరోగ్య కార్యకర్త సుశీల, చిన్నారుల, వారి తల్లు లు, పాల్గొన్నారు.

## మాజీ సీఎంని కలిసిన హేమసుందర్ రెడ్డి

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లిలోని ఆయన నివాసంలో మండల వైఎస్ఆర్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గుంతపల్లి హేమసుందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి జగన్మోహన్ రెడ్డి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతు రాబోయేది మన వైఎస్ఆర్ పార్టీనే మన ప్రభుత్వమే కనుక పార్టీ కోసం బాగా కష్టపడి పనిచేయాలని ప్రస్తుతం రాష్ట్రంలో వున్న కూటమి ప్రభుత్వం వైఎస్ఆర్ పార్టీ శ్రేణులపైన కక్ష సాధింపులకు దిగుతుందని,



అక్రమ కేసులు పెడుతుందని కేసులకు భయపడే ప్రశక్తి లేదని పార్టీ శ్రేణులు భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని కష్టపడి పనిచేయాలని గోరంట్ల మండల ప్రధాన కార్యదర్శి గుంతపల్లి హేమసుందర్ రెడ్డి బుజంతట్టి ప్రోత్సహించిన వారు తెలిపారు. అనంతరం రాష్ట్ర వైసిపి అధికారం ప్రతినిధి కారుమూరి వెంకటరెడ్డి నివాసనికి వెళ్లి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేకును తినిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అభిషేక్ రెడ్డి, బయపరెడ్డి, టేకులోడు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## సబ్ రిజిస్ట్రారుకు దస్తావేజు లేఖరుల వినతి

**చెన్నేకొత్తపల్లి మేజర్ న్యూస్** మండల కేంద్రంలోని సబ్ రిజిస్ట్రారు కార్యాలయం వద్దన ఉన్న దస్తావేజు లేఖరులు సబ్ రిజిస్ట్రార్ శ్రీరామ్ నాయక్ కు వినతిపత్రాన్ని అందించారు. ఏపీ ఐ జీ ఆర్ ఎస్ సైట్ లో ఎదురవుతున్న సమస్యల దృష్ట్యా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దస్తావేజు లేఖరులు పెన్ డౌన్ కార్యక్రమాన్ని



శుక్ర,శని వారాల్లో అమలుపరుస్తున్నారు. అందుకు చెన్నేకొత్తపల్లి దస్తావేజు లేఖరులు కూడా మద్దతు తెలుపుతూ సైట్ లో ఎదురవుతున్న సమస్యల గురించి సబ్ రిజిస్ట్రార్ శ్రీరామ్ నాయక్ కు వారు వినతిపత్రం ద్వారా తెలియజేశారు. అందుకు శ్రీరామ్ నాయక్ స్పందిస్తూ పై అధికారులకు ఈ విషయం పై సమాచారం అందిస్తానని ఆయన తెలియజేశారు. దస్తావేజు లేఖరులు వారి సహాయకులు వినతిపత్రం అందించిన వారిలో ఉన్నారు.

## బురద రోడ్డు.. బడిలోకి వెళ్ళడానికే భయమేస్తుంది..



తాడిమర్రి ,మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినుల కష్టాలు వర్ణనాతీతం. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు స్కూల్ దారి బురదమయంగా మారి బురద రోడ్డ బడిలోకి వెళ్ళడానికే భయమేస్తుంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్కూల్ లోపలి వెళ్ళే ప్రధాన మార్గం పూర్తిగా బురదతో నిండిపోయింది. దీంతో విద్యార్థులు ప్రతి అడుగు వేయడానికి నానా తంటాలు పడాల్సి వస్తుంది. కాళ్లలో చెప్పులు కూరుకుపోవడం, కాలుజారి పడిపోవడం వంటి సంఘటనలు నిత్యకృత్యమయ్యాయి. ఈ మార్గంలో ప్రయాణించడం ఎంత కష్టమో చూస్తేనే అర్థమవుతుంది. పిల్లలు కాలు జారి కింద పడుతున్నారు . ఈ సమస్యపై గతంలోనే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా, ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై శాఖ ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి రోడ్డ మరమ్మతులు చేపట్టాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు. వర్షాలు ఇంకా కొనసాగితే పరిస్థితి మరింత దిగజారుతుందని, విద్యార్థుల ఆరోగ్యం, భద్రతకు ప్రమాదం పొంచి ఉందని వారు ఆందోళన చెందుతున్నారు. ఇది కేవలం స్కూల్ కు వెళ్ళే దారి సమస్య మాత్రమే కాదని, బాలికల విద్యకు ఆటంకం కలిగించే సమస్య అని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే దీనిపై దృష్టి సారించి, సమస్యను పరిష్కరించాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## వీఆర్ఏల నిరసన



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రం లోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట గురు వారం వీఆర్ఏలు ధర్నా కార్యక్రమం చేపట్టి డిప్యూటీ తహసీల్దార్ రవి నాయక్‌కు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడు తూ వీఆర్ఏలకు పే స్కేల్ అమలు చేయాలని, నామినీలను వీఆర్ఏలుగా నియమించాలని, అర్హులైన వారికి ప్రమోషన్లు, కారుణ్య నియమకాలు వంటి సమస్యలను ప్రభుత్వం చేపట్టి తమకు న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో పతి, రవి, రమణ మారుతి, వెంకట దాస్, అంజలి భాయి, అంజినమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన కేజీబీవీ విద్యార్థులు



పరిగి మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని కేజీబీవీ విద్యార్థులు బుధవారం జిల్లాలోనీ అర్దిటి స్టేడియంలో జరిగిన ఎస్ జి ఎఫ్ టి రబ్బీ పోటీలలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు యూ-19 హేమ నిహారిక లాస్య ప్రియ యూ -17 సరస్వతి ప్రేమ శ్రీ యూ-14 చైత్ర ఎంపికయ్యారు. విద్యార్థినిలను కేజీబీవీ ప్రిన్సిపాల్, రామదేవి సువర్ణ ఉపాధ్యాయుల సిబ్బంది అభినందించారు.

## ఘనంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి జన్మదిన వేడుకలు



కొత్త చెరువు, మేజర్ న్యూస్: కొత్తచెరువు మండల కేంద్రంలోని నెహ్రూ సర్కిల్లో ఎన్టీఆర్ విగ్రహం వద్ద పుట్టపర్తి నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి జన్మదిన వేడుకల ను టీడీపీ శ్రేణుల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్త చెరువులో మాజీ మంత్రికి పార్టీ నాయకులు కార్యకర్తలు గజమాలతో ఘన స్వాగతం పలికారు. ముందుగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్తచెరువులో ఆటోను ఢీకొట్టిన ట్రాక్టర్

కొత్తచెరువు, మేజర్ న్యూస్: కొత్తచెరువులోనీ పుట్టపర్తి రోడ్డు లో, రోడ్డు పక్కన నిలిపి ఉన్న ఆటోను ట్రాక్టర్ ఢీ కొట్టడంతో ఓ వ్యక్తి గాయాల పాలైనట్లు స్థానికులు తెలిపారు. బుధవారం పుట్టపర్తి రోడ్డు సందీప్ థియేటర్ సమీపంలో రోడ్డు పక్కన ఆటో నిలిపి ఉంచారు. నెహ్రూ కూడ నుంచి వేగంగా వచ్చిన ట్రాక్టర్ ఆ ఆటోను ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఆటోలో ఉన్న డ్రైవర్ హరి తీవ్రంగా గాయపడ్డాడు. క్షతగాత్రుడిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## విస్తృతంగా వాహనాల తనిఖీ



పరిగి మేజర్ న్యూస్: మండలం లోని సేవమందిర్ సర్కిల్ రహ దారిలో వాహనాలను ఎస్ఐ రం గడు యాదవ్ గురువారం సాయంత్రం తనిఖీలు చేశారు. ద్విచక్ర వాహనాలు, ఆటోలు తనిఖీ చేసి డ్రైవింగ్ లైసెన్స్, బండి రికార్డు లేని వాహనాదారులకు జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎస్సై రంగడు యాదవ్ మాట్లాడుతూ హెల్మెట్ ధారణ, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా డిస్ట్రిక్ విజిలెన్స్ కమిటీ సభ్యులు



గోరంట్ల, మేజర్ న్యూస్ : జిల్లా డిస్టిక్ విజిలెన్స్ మోంటింగ్ కమిటీ మెంబర్ సభ్యులు దేవరకొండ ఉమాశంకర్ ఆధ్వర్యంలో శ్రీ సత్య సాయి జిల్లాకు కొత్తగా వచ్చిన కలెక్టర్ శ్యాం ప్రసాద్ ను మర్యాదపూర్ కలిసి మొక్కను ఇచ్చి స్వాగతం శుభా కాంక్షలు. తెలిపరు. ఈ సందర్భంగా శ్రీనివాసులు నాయక్, చెరుకూరు గంగులయ్య బి రాంప్రసాద్ నాయక్, వీర నారాయణ, ఎస్ రామాంజనేయులు, పై పల్లి గంగాధర్, మధు, దేవరకొండ ఉమా శంకర్ మాట్లాడుతూ తమరు వస్తూనే సంక్షేమ అభివృద్ధి పైన పర్యవేక్షణ జరిపినందులకు కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. అంతేకాకుండా ఎస్సి, ఎస్సి ల పైన జరుగుతున్న అఘాయిత్యాల పైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రతి మూడు నెలలకు ఒకసారి కచ్చితంగా రివ్యూ మీటింగ్ జరుతున్నాయా అని అయన ఆరా తీసినట్లుగా వారు తెలుపుతూ ఇప్పటి నుండి కచ్చితంగా బాగా జరుగుతుందని హామీ ఇచ్చినట్టు వారు పేర్కొన్నారు.

## మనేసముద్రం గ్రామ సమీపంలో జూదరులను అరెస్ట్ చేసిన పోలీసులు

హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్ : హిందూపురం టౌన్ పోలీసులకు గోప్య సమాచారం అందడంతో బుధవారం రాత్రి సర్కిల్ ఇన్స్పెక్టరు అబ్దుల్ కరీం, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు ఆధ్వర్యంలో సిబ్బంది ప్రత్యేక దాడి నిర్వహించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మనేసముద్రం గ్రామ పరిసరాల్లో కొందరు వ్యక్తులు అడ్డదార్లో కూడి జూద క్రీడలో నిమగ్నమై ఉన్నారని సమాచారం వచ్చింది. సమాచారం ఆధారంగా తక్షణమే చర్యలు చేపట్టిన పోలీసులు అక్కడికి చేరుకుని ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద నుండి రూ.15,080 నగదు మరియు ఒక మోటార్‌సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ క్రమంలో ముగ్గురిపై కేసు నమోదుచేసి, దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు తెలిపారు. అక్రమ కార్యకలాపాలలో పాల్గొన్న వారిపై కఠినంగా వ్యవహరించబడుతుందని ఆయన హెచ్చరించారు. పోలీసుల ఈ దాడితో జూదగాళ్లకు గట్టి హెచ్చరిక లభించినట్టయింది. గ్రామంలో ఇటువంటి వ్యసనాలు, అక్రమ క్రీడలను అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టినట్టు సమాచారం.

## విద్యుత్ బల్బులు ఏర్పాటు



నల్లచెరువు, మేజర్ న్యూస్ : నల్లచెరువు మేజర్ పంచాయతీ పరిధి లోని పలు గ్రామాల్లో గురువారం నూతన విద్యుత్ దీపాలను సర్పంచ్ పంచర తృమ్మ, పంచాయతీ కార్యదర్శి నరేష్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. గ్రామాల్లో విద్యుత్ దీపాలు వెలుగుతూ ఉండడంతో ప్రజలు ఆనందంగా ఆనం దాన్ని వ్యక్తం చేశారు. ఏటువంటి సమస్య లున్న తమ దృష్టి తేవాలని సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

## తీవ్ర జ్వరంతో విద్యార్థి మృతి



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : గత కొద్ది రోజులుగా తీవ్ర జ్వరంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థి మహమ్మద్ షాహిద్ (13) చికిత్స పొందుతూ గురువారం మృతి చెందారు. బాధితుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక గేటు కొట్టాలు చెందిన బాబ్జాన్ కుమారుడు షాహిద్ గత కొద్ది రోజులుగా జ్వరంతో బాధపడుతూ కదిరి, అనంతపురం ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స చేయించిన జ్వరం తగ్గలేదన్నారు. విద్యార్థి మృతి సమాచారం అందుకున్న స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాఘవ, ఉపాధ్యాయులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి తమ సంతాపం వ్యక్తం చేశారు.

## గుప్తా కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్‌డే కార్యక్రమం



అగళి మేజర్ న్యూస్: స్థానిక కేజీయే గుప్తా కళాశాలలో గురు వారం నూతన విద్యార్థులను పాత విద్యార్థులు ఆహ్వానించు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథి లు గా ఆగళీమండలం తాసిల్దార్ సుబ్బారావు, మండల విద్యాశాఖ అధికారి కృష్ణమూర్తి, కర్ణాటక బ్యాంక్ మేనే జర్ భువన చంద్ర, పోలీస్ స్టేషన్ ఏ ఎస్ఐ బషీర్ లు హాజరై విద్యార్థులకు ఫ్రెషర్స్ డే శుభాకాంక్షలు తెలియజేస్తూ విద్యార్థులు భవిష్యత్తులో తాము ఎలా జీవనం కొనసాగించాలో విద్యార్థి దశలో ఏ విధంగా చదువుకోవాలో క్రమశిక్షణతో కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని అందరూ ఆకాంక్షించారు మండలంలో కేజీయే గుప్తా కళాశాలకు మంచి పేరు ఉందని విద్యార్థులు ప్రతి సంవత్సరం ఉత్తమ ప్రతిభను కనబరిచి కళాశాలకు మంచి పేరు తేవాలని సూచించారు. విద్యార్థులు బాగా చదివి తేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని వారు అన్నారు. తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకుని మిమ్మల్ని చదివిస్తున్నారని బాగా చదివి వారి కలలను సాకారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల గౌరవ అధ్యక్షులు కల్లప్ప, కరస్పాండెంట్ హనుమంత రాయప్ప,సెక్రటరీ శ్రీనివాస్ మూర్తి , కోఆర్డినేటర్ శివప్ప , ప్రిన్సిపాల్ ఆర్. రఘురాం , అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కంది పంటను పరిశీలించిన వ్యవసాయఅ అధికారులు



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి మండల పరిధిలోని ఇరగరాజు పల్లి గ్రామంలోరైతులు వేసిన కంది పంటను వ్యవసాయ అధికారులు గురు వారం పరిశీలించారు. కంది పంట యాజమాన్య పద్ధతులు కంది పంట 30 రోజుల నుంచి 90 రోజుల వరకు ఉన్నది ప్రస్తుతము వర్షానికి కంది పంట ఆశాజనకంగా ఉన్నది కంది పంటకు 60 రోజులకు ,90 రోజులకు. ఓ మైట్ ఒక మిల్లీలీటర్ లేదా గంధకము మూడు గ్రాములు కలిపి లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలని చేయవలెను. అంతేకాకుండా పంట ఏపుగా పెరగడానికి పొటాషియం నైట్రేట్ ఐదు గ్రాములు లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలని రైతులు కంది పంటను మొక్కకి మొక్కకు 20 సెంటీమీటర్ల దూరం నుంచి మిగతా వాటిని తీసి వేయవలెను దీని వలన మొక్కలు కొమ్మలు ఎక్కువగా వచ్చి దిగుబడి పెరుగుతుందని ఏరువాక కోఆర్డినేటర్ డాక్టర్ రామ సుబ్బయ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ ఆనంద్‌నాయక్, వీఏఏ సూర్యనారాయణ రైతులు పాల్గొన్నారు.

## నూతన జిల్లా కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపిన రాంప్రసాద్ నాయక్



కదిరిటౌన్, మేజర్ న్యూస్ : శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ గా శ్యాంప్రసాద్ ఇటీవల బాధ్యతలు చేపట్టారు. గురువారం నూతన జిల్లా కలెక్టర్ ను జి వి హెచ్ పి ఎస్ అధ్యక్షుడు రాంప్రసాద్ నాయక్ తో పాటు ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు కలిసి మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియ జేశారు. ప్రతి మూడు నెలలకు ఓసారి డివిఎంసి సమావేశం ఏర్పాటు చేయాలని, అర్దిటి సంస్థకు సంబంధించి ఎఫ్ సి ఆర్ ఏ ను పునరుద్ధ రించేలా చర్యలు తీసు కోవాలని కలెక్టర్ కు విన్నవించినట్లు తెలిపారు.

### పట్టు గూళ్ల మార్కెట్ భవన నిర్మాణానికి

# రూ .8 కోట్ల నిధులు మంజూరు చేయించిన బాలయ్య..

- నాడు ఎన్టీఆర్ నేడు బాలయ్య
- పట్టు పరిశ్రమ శాఖకు చెరగని ముద్ర ఎన్టీ రామారావు



**హిందూపురం మేజర్ న్యూస్:–** మాజీ ముఖ్యమంత్రి నందమూరి స్వర్గీయ నందమూరి తారక రామారావు హిందూపురం నియోజకవర్గంలో ప్రతినిత్యం వహించిన కాలంలో కూడు, గూడా, నీడ అనే నినాదంతో ముందుకెళ్లి ప్రతి ఒక్క పేద రైతులు ఆర్థికంగా ముందుకెళ్లాలని ముఖ్య ఉద్దేశంతో పట్టు పరిశ్రమ శాఖ ను ప్రత్యేకంగా తీసుకువచ్చి ప్రతి ఒక్క గ్రామంలో మల్బరీ పంటను సాగు చేయాలని తద్వారా ఆర్థికంగా నిరుపేద రైతులు ఉండాలని అందులో భాగంగానే మల్బరీ పంటను సాగు చేసి మార్కెట్ లో విక్రయించేందుకు 'హిందూపురం పట్టణంలో పట్టుగూళ్ల మార్కెట్ ఏర్పాటు చేశారు. ఈ మార్కెట్ కు కర్ణాటక సరిహద్దు గ్రామాల నుండి పెద్ద ఎత్తున మల్బరీ రైతులు ఈ మార్కెట్కు పట్టుగూళ్ళను అమ్మేందుకు తీసుకువస్తూ ఉంటారు. ఆనాడు నందమూరి తారక రామారావు ఎంతో ఆధునికరణ తో రైతులకు అందుబాటులో ఉంచిన మార్కెట్ గత 38 సంవత్సరాలుగా రైతులు క్రయ విక్రయాలు జరుపుతూ వస్తున్నారు .ప్రస్తుతం ఈ భవనం పూర్తిగా స్థితిలావస్థ కు చేరుకోవడంతో హిందూపురం పట్టు పరిశ్రమ రీలర్లు అభ్యర్థన మేరకు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రత్యేక చొరవ చూపి నూతన ఆధునిక భవనం కోసం కేంద్రానికి ప్రతిపాదన పంపి నాలుగు కోట్ల రూపాయలు నిధులను మంజూరు చేయించుకుని, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మరో నాలుగు కోట్లను మంజూరు చేయించుకుని మొత్తంగా ఎనిమిది కోట్ల రూపాయలతో నూతన ఆధునీకరణ పట్టు పరిశ్రమ శాఖ భవనాన్ని నిర్మించేందుకు ప్రత్యేక కృషి సాధించిన ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు హిందూపురం పట్టు పరిశ్రమ శాఖ రీలర్లు, రైతులు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కు ప్రత్యేక కృతజ్ఞతలు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి హిందూపురం మున్సిపల్ చైర్మన్ డి .రమేష్ మాట్లాడుతూ ఆనాడు నందమూరి తారక రామారావు స్థాపించిన పట్టు పరిశ్రమ శాఖను మరింత అభివృద్ధి చేసేందుకు తనయుడు నందమూరి బాలకృష్ణ కోట్లాది రూపాయలు నిధులను మంజూరు చేయించుకుని నూతన ఆధునికరణగా నూతన భవనాన్ని నిర్మించేందుకు అన్ని రకాలుగా కృషి చేసినందుకు హిందూపురం మల్బరీ రైతులు ,రీడర్లు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు శ్రీనివాసరావు, వీరయ్య, బాలాజీ, తెలుగుదేశం సీనియర్ నాయకులు జె.వి. అనిల్ కుమార్, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ బేవనహల్లి ఆనంద్, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ పరిమళ, పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, సర్పంచ్ మంజునాథ్, కౌన్సిలర్ రాఘవేంద్ర, ఎన్.బి.కె ఫ్యాన్స్ నంబూరి సతీష్, తెలుగుదేశం నాయకులు ఇమ్దాద్, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలు తెచ్చిన ఘనత వైఎస్ జగన్‌దే

ప్రవేటికరణే చంద్రబాబు విధానం
మేయర్ మహమ్మద్ వసీం



**అనంతపురం, మేజర్ న్యూస్,** దేశ చరిత్రలోనే ఒక్కసారిగా 17 మెడికల్ కళాశాలలు తెచ్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి మాత్రమే దక్కిందని నగర మేయర్ మహమ్మద్ వసీం కొనియాడారు. తన క్యాంపు కార్యాలయంలో ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పీపీపీ విధానంలో ప్రవేట్ పరం చేస్తూ తీసుకున్న నిర్ణయం పట్ల ప్రజలలో ఆందోళన వ్యక్తం అవుతోందన్నారు గత ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ హామీలతోపాటు 143 పైగా హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం 15 నెలల పాలనలో 3,4 హామీలను మాత్రం అరకొరగా అమలు చేసిందన్నారు.అయినప్పటికీ సూపర్ సిక్స్ సూపర్ హిట్ అంటూ అనంతపురంలో పెద్ద ఎత్తున సమావేశం ఏర్పాటు చేసి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేశారని విమర్శించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 17 మెడికల్ కళాశాలలను ఒకేసారి ప్రారంభించి తొలి విడతలో 5 కళాశాలలను దాదాపు పూర్తి చేస్తారన్నారు.కేంద్ర మెడికల్ బోర్డ్ సైతం ఆయా కళాశాలలను పరిశీలించి పులివెందుల, పాడేరు మెడికల్ కళాశాలకు 50 చొప్పున మెడికల్ సీట్లు కూడా కేటాయించిదన్నారు.అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి మంచిపేరు వస్తుందన్న అక్కసుతో పులివెందుల ప్రభుత్వ మెడికల్ కళాశాలకు సీట్లు వద్దని పీపీపీ విధానంలో ప్రవేట్ సంస్థలకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర చరిత్రలో 12 మెడికల్ కళాశాలలు ఉంటే ఒకేసారి 17 మెడికల్ కళాశాలలను వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీసుకువస్తే 40 ఏళ్ల అనుభవం,4.0 అని చేర్పుకునే చంద్రబాబు నాయుడు ఒక్క మెడికల్ కళాశాలను తీసుకురాక పోగా పీపీపీ విధానం తీసుకువస్తు చంద్రబాబు నాయుడు అంటే ప్రవేటీకరణ అనే నానుడి నిజం చేస్తున్నారని విమర్శించారు. .కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు గమనిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. పెనుకొండ మెడికల్ కళాశాల పరిశీలన కోసం వైసీపీ యువజన,విద్యార్థి విభాగాల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించనున్న కార్యక్రమంలో ప్రజలంతా పాల్గొని వాస్తవాలు గుర్తించాలని ఆయన పిలుపునిచ్చారు.సమావేశంలో కార్పొరేటర్లు రహంతుల్లా,శ్రీనివాసులు,ఇషాక్,వైసీపీ నాయకులు కుళ్ళాయి స్వామి,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు బస్సు ఢీ కొని ఒకరు మృతి

## -మరొకరి పరిస్థితి విషమం





**రాయదుర్గం, మేజర్ న్యూస్:** పట్టణంలోని ఊరువాకిలి వద్ద గురువారం తెల్లవారుఝామున జరిగిన రోడ్డు ప్రమాదంలో పట్టణంలోని మారెమ్మ గుడి ఏరియాకు చెందిన ఓబులేసు (59) అనే వ్యక్తి మృతి చెందగా, అంబేద్కర్ నగర్ కు చెందిన నాగరాజు తీవ్రగాయాల బారిన పడ్డాడు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు ఇద్దరు స్నేహితులు టీ తాగడానికి బజారుకు వచ్చారు. టీ తాగి రోడ్డు దాటుతుండగా బెంగళూరు నుండి రాయదుర్గం వస్తున్న ఎస్ఆర్ జే ట్రావెల్స్ ప్రైవేటు బస్సు వేగంగా వచ్చి ఊరువాకిలి వద్ద ఉన్న మలుపులో ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఇద్దరు వ్యక్తులు బస్సు టైర్ల కింద పడ్డారు. ఈ దుర్ఘటనలో ఇరువురు తీవ్రంగా గాయపడ్డారు. సంఘటన విషయం తెలుసుకున్న అర్బన్ సీఐ జయానాయక్ హుటాహుటిన ప్రమాద స్థలికి చేరుకుని, గాయపడిన వారిని రాయదుర్గం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఇరువురిని వైద్యులు అనంతపురం సర్వజనాసుపత్రికి రెఫర్ చేశారు. ఇందులో ఓబులేసు చికిత్స పొందుతూ ఉదయం 9 గంటల సమయంలో మృతి చెందాడు. నాగరాజు పరిస్థితి కూడా విషమించడంతో మెరుగైన చికిత్స కోసం కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతి చెందిన ఓబుళేసుకు భార్య, ముగ్గురు కుమారులు, ఇద్దరు కూతుళ్లు ఉన్నట్లు బంధువులు తెలిపారు. ఈ ఘటనపై సీఐ జయానాయక్ ప్రమాదానికి కారణమైన బస్సును పోలీస్ స్టేషన్ కు తరలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
వాక్ ఇన్ ఇంటర్వ్యూ..
సబ్ ఎడిటర్లు కావలెను..
తెలుగు భాషపై పట్టుండి..
కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉన్న
సబ్ ఎడిటర్లు కావలెను.. సీనియార్టీకి మొదటి ప్రాధాన్యత
కల్పించడం అయినది..
సంప్రదించండి..
రీజనల్ మేనేజర్,
6301107116
నేటి దినపత్రిక సూర్య,
స్థానిక కార్యాలయం,
ఆదిమూర్తినగర్, లిటిల్ ఫ్లవర్
స్కూల్ వద్ద, అనంతపురము

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
ఎన్‌పీ కుంట

### ఉప ముఖ్యమంత్రిని కలిసిన జనసేన లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను జనసేన లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు జి. మురళీకృష్ణ అసెంబ్లీ ప్రాంగణంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అభ్యర్థనలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. అధినేత పవన్ కళ్యాణ్ సానుకూలంగా స్పందించడం పట్ల లాయర్ మురళీకృష్ణ హర్షం వ్యక్తం చేశారు.

# ఆర్డిటికీ ఎఫ్ఆర్ సీఏ రెన్యువల్ చేయకపోతే ప్రజా ఉద్యమం

**-వైఎస్ఆర్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఉమ్మడి అనంతపురం పేద ప్రజలకు విశేష సేవలు అందించిన ఆర్డిటి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయకపోతే ప్రజా ఉద్యమం తప్పదని వైఎస్ఆర్సిపి అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలకు సమాంతరంగా ఆర్డిటి సంస్థ అనంతపురం జిల్లాతో పాటు, ఇతర జిల్లాల్లో కూడా పేదలకు సేవలందించింది అన్నారు. ముఖ్యంగా పక్కా గృహాలు, విద్యార్థులకు ఉచిత విద్య, ప్రజలకు ఆస్పత్రిలో ఉచిత వైద్యం, పేద క్రీడాకారులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా ప్రోత్సాహం, మహిళల అభివృద్ధికి పొదుపు సంఘాలతో పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరిచిందన్నారు. ఇలాంటి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ నిలుపుదలతో విదేశీ నిధులు రాకపోవడంతో.. పేదలకు అందిస్తున్న సేవలు.. ఆసుపత్రులు మూసివేస్తే పరిస్థితులు ఏర్పడ్డాయని తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపితో భాగస్వామ్యంగా ఉన్న రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం , ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఆర్డిటి అందిస్తున్న సేవలు గురించి అన్ని తెలిసిన.. ఇంతవరకు ఆర్డిటికీ ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ విషయంలో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంలో వైఫల్యం చెందారున్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కూడా ఆర్ డి టి ట్రస్టు అందించిన సేవలను గుర్తించి... మతపరంగా ఆలోచించకుండా. ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రైవేటుకరణ దుర్మార్గమైన చర్యని, ఈ ప్రైవేటీకరణ అడ్డుకోవడానికి వైఎస్ఆర్సిపి, అనుబంధ సంఘాలు పోరాడుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాయనపల్లిలో స్వస్థ నారీ

# స్వశక్తి పరివార్ అభియాన్




**తాడిమర్రి ,మేజర్ న్యూస్ :** ఇటీవల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన 'స్వస్థ నారీ స్వశక్తి పరివార్ అభియాన్' కార్యక్రమం నాయనపల్లిలో జరిగింది. ఈ కార్యక్రమానికి మండల వైద్యాధికారి హరిత హాజరు అయ్యారు . ఈ కార్యక్రమం మహిళల ఆరోగ్యం మరియు సాధికారతపై దృష్టి సారించి, సమాజంలో ఆరోగ్యవంతమైన కుటుంబాలను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమంలో మండలంలోని పలు గ్రామాల నుంచి మహిళలు, యువతులు, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు. డాక్టర్ హరిత మాట్లాడుతూ, ఆరోగ్యవంతమైన సమాజానికి ఆరోగ్యవంతమైన మహిళలు పునాది వంటి వారని అన్నారు. మహిళలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాల్సిన అవసరాన్ని ఆమె నొక్కి చెప్పారు. రక్తహీనత, క్యాన్సర్, పోషకాహార లోపం వంటి సాధారణ ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించారు . ఇందులో భాగంగా రక్తహీనత, రక్తపోటు, మధుమేహం మరియు ఇతర ఆరోగ్య సమస్యలను పరీక్షించారు. ఈ శిబిరం మహిళలకు ఎంతో ఉపయోగపడిందని, వారు తమ ఆరోగ్య సమస్యల గురించి తెలుసుకొని సకాలంలో చికిత్స పొందేందుకు ఇది సహాయపడుతుందని వారు అన్నారు . ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ ధరణి భాయ్ ఏఎన్ఎం రేణుక, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు

# అసెంబ్లీలో ఉద్యోగుల సమస్యలపై చర్చ జరగాలి

**ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్ భాస్కర్**



అనంతపురం విద్య మేజర్ న్యూస్ ప్రస్తుత అసెంబ్లీ వర్షాకాల సమావేశాలలో ఉద్యోగుల ఆర్థిక బకాయిల పై చర్చ జరిగి, పరిష్కారం అయ్యేలా ప్రభుత్వం చొరవ చూపాలని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్ భాస్కర్ ప్రభుత్వాన్ని కోరారు.
ఈ సందర్భంగా నల్లపల్లి విజయ్ భాస్కర్ మాట్లాడుతూ.. 11 వ పిఆర్సి గడువు 2023 జులై తో ముగిసినా.. ఇప్పటివరకు 12 వ పిఆర్సి ఛైర్మన్ ను ఏర్పాటు చేయకపోవడం, ఇంటీరియం రిలీఫ్ ప్రకటించకపోవడం సరైనది కాదని విమర్శించారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ఇప్పటి వరకు ఉద్యోగులకు నాలుగు డి ఎ లు మంజూరు చేయకపోవడం, 11 వ పి ఆర్ సి బకాయిలు, సరెండర్ లీవ్, పి ఎఫ్, ఎ పి జి ఎల్ ఐ బకాయిలు ఇప్పటివరకు చెల్లించకపోవడం వల్ల ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని అన్నారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ పై చేసి అందరికీ ఆమోదయోగ్యం అయిన నిర్ణయం తీసుకుంటాం అని మానిఫెస్టో లో పెట్టి ఇప్పటి వరకు స్పందించకపోవడం, ఆరోగ్యమస్తు పథకం నుండి ఉద్యోగులను మినహాయించడం విచారకరం అన్నారు. విద్యాశాఖ అధికారుల అశాస్త్రీయ నిర్ణయాలైన నూతన మూల్యాంకన పద్ధతులు, యాప్ ల భారం వల్ల ఉపాధ్యాయులు బోధన కు దూరం అవుతున్నారని అన్నారు. కాంట్రాక్టు మరియు ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల కు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయకపోవడం వల్ల చాలీ చాలని జీతాల తో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్య ల పై అసెంబ్లీ లో చర్చించి పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని కోరారు.

## పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ చేయండి ధీమా గ ఉండండి



తాడిమర్రి , మేజర్ న్యూస్ లైఫ్ ఇన్సూరెన్స్ చేయడం అన్ని వర్గాల ప్రజలు దీమా గా జీవనం సాగించవచ్చునని పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ మూర్తి తెలిపారు గ్రామీణ ప్రాంతాల్లో రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ చేయాలంటూ ప్రజలకు ఆయన ఒకప్రకటనలో తెలిపారు, పోస్ట్ ఆఫీస్ లో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు, కుటుంబంలో ఇన్సూరెన్స్ చేసిన వారు అకస్మాత్తుగామరణం సంభవిస్తే ఆ కుటుంబానికి ఇన్సూరెన్స్ మొత్తం అంతా చెల్లిస్తామన్నారు ప్రభుత్వ ఉద్యోగులు కూడాపిఎల్ఐ చేయడం ద్వారా ఇటు పొదుపు ఇటు జీవితానికి ధీమా ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో పోస్ట్ మాస్టర్ శివకుమార్. సిబ్బంది లక్ష్మీనారాయణ, వేణు,పోస్టల్ రన్నర్లు బిపిఎంలో బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు కేశవరెడ్డి. చిన్న మొత్తాల పొదుపు ఏజెంట్లుపాల్గొన్నారు,

## ఘనంగా మాజీ మంత్రి పల్లె జన్మదిన వేడుకలు.



ధర్మవరంటౌన్ మేజర్ న్యూస్: పట్టణంలోని శ్రీనివాస డిగ్రీ, పిజీ కళాశాలలో శ్రీ బాలాజీ విద్యాసంస్థల అధినేత మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి జన్మదిన వేడుకలను కళాశాలలో ఘనంగా నిర్వహించుకున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ మునలి రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులతో మమేకమై , ఎంతోమంది విద్యార్థులకు విద్యను అందించిన విద్యావేత్తగా, పేదవాడి నుంచి ధనికుడు వరకు విద్యను అందుబాటులో ఉంచిన ప్రధాత, పలు సేవా కార్యక్రమాలలో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా నాయకుడిగా,రఘునాథరెడ్డి సాధించిన విజయాలను గూర్చి, ఆయన ఎదిగిన తీరు గురించి కొనియాడారు. అనంతరం కేక్ కట్ చేసి, విద్యార్థులకు స్వీట్లను పంపిణీ చేశారు.

## సేవ్ ఆర్ డి టి

**ప్రజా సంఘాలు పార్టీల నాయకులు ప్రెస్ మీట్**
**పురంలో శాంతి ర్యాలీ నిర్వహిస్తాం**




హిందూపురం మేజర్ న్యూస్:హిందూపురంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక ప్రెస్ మీట్లో ఆర్డిటి కు రద్దయిన ఎఫ్ సి ఆర్ ఏ లైసెన్స్ను వెంటనే పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. 1969 నుంచి పేదలకు విద్య, వైద్యం, వ్యవసాయం, మహిళా సాధికారతలో సేవలందిస్తున్న ఆర్డిటి లైసెన్స్ రద్దుతో లక్షలాది మంది ఇబ్బందులు ఎదుర్కొంటారని హెచ్చరించారు. దీనికి వ్యతిరేకంగా సెప్టెంబర్ 22న హిందూపురంలో శాంతి ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక అధ్యక్షులు శాంతిరన్ యుటియుసి జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు బిఎస్పి పార్టీ నాయకులు శ్రీనివాసులు ఎంఎస్ఎఫ్ అధ్యక్షులు రవికుమార్ జై భీమ్ పార్టీ నాయకులు ఊటుకూరు నాగరాజు, హరికుమార్, నారాయణ, కలీం, హనుమంతరాయప్ప, తదితరులు పాల్గొన్నారు

## మాజీ మంత్రి పల్లె జన్మదిన వేడుకలు

**పాల్గొన్న డాక్టర్ బుట్టి నాగభూషణం**



నల్లమాడ, మేజర్ న్యూస్ :పుట్టపర్తి నియోజకవర్గ మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా పుట్టపర్తికి తరలి వెళ్లి పూల మాలలు వేసి దుశ్శా లువులతో సన్మానిం చి శుభాకాంక్షలు తెలియజేసినట్లు తెలుగుదేశం నాయకులు, 30 పడకల ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ బుట్టి నాగభూషణ్ నాయుడు తెలిపారు.ఆయనతోపాటు పాపారాయుడు, అరవింద గౌడ మంత్రి పల్లెకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ఉన్నారు.

## భాద్రపద మాసం ద్వాదశి

## సందర్భంగా శ్రీ రాధాకృష్ణుల కళ్యాణం



**అనంతపురం, మేజర్ న్యూస్, సెప్టెంబర్ 18**

పవిత్ర చాతుర్మాస సందర్భంగా సాయి ట్రస్ట్ అధ్యక్షుడు డా.విజయసాయి కుమార్ 18వ చాతుర్మాస దీక్షలో భాగంగా చతుర్మాసం లోని 8 ద్వాదశి లలో 8 విశేష కళ్యాణాలను నిర్వహించదలచారు.
అందులో భాగంగా భాద్రపద మాసం కృష్ణ పక్షంద్వాదశి నాడు ఈ దినం శ్రీ రాధాక్రిష్ణుల వారి కళ్యాణాన్ని తపోవనం లోని శివశక్తి సాయి దేవాలయం లో నేత్రపర్వంగా నిర్వహించారు.ఉదయం శ్రీ రాధ కృష్ణుల వారి సుప్రభాత సేవ తో ప్రారంభమై అనంతరం అభిషేకం,విశ్వక్సేన ఆరాధన బిరాధ కృష్ణుల వారి కళ్యాణాన్ని మనూరు నాగరాజు స్వామి పర్యవేక్షణలో సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయసాయి కుమార్ నిర్వహించారు అనంతరం ప్రసాద వినియోగం, ప్రభుత్వ ఆసుపత్రి, వివిధ ప్రాంతాలలో నారాయణ సేవ నిర్వహించారు.ఈ కార్యక్రమం లో దేవాలయ ధర్మకర్త శ్రీరాములు, దేవేంద్ర, రాఘవేంద్ర, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.చాతుర్మాస మాసంలో ఎనిమిది ద్వాదశిలలో జరిగే విశేష కళ్యాణంలకు శ్రీమతి వై రుక్మిణి సాయి ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ విజయ సాయికుమార్ మాతృమూర్తి ఒక్కరే ఆర్థిక సహాయం అందిస్తున్నారు.

## ఆర్డిటికి ఎఫ్ సిఆర్ఏ రెన్యువల్ కు కృషి చేయండి

**- జిల్లా నూతన కలెక్టర్ కు ఎమ్మార్పీఎస్ అక్కులప్ప విజ్ఞప్తి**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :**
ఉమ్మడి అనంతపురం జిల్లా పేదల అభివృద్ధి, సంక్షేమానికి విశేష సేవలు అందించిన ఆర్డిటి సంస్థ కు నిలిపివేసిన ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ కు కృషి చేయాలని జిల్లా నూతన కలెక్టర్ ఓ ఆనంద్ కుమార్ ను ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధికార ప్రతినిధి అక్కులప్ప గురువారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అక్కులప్ప మాట్లాడుతూ జిల్లాలో దళితుల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి... అభివృద్ధి, సంక్షేమానికి నూతన కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మంగలకుంట మారుతి పాల్గొన్నారు.

# బస్సు సర్వీసులు పెంచండి

**గుత్తి, మేజర్ న్యూస్ :** జాతీయ రహదారి అతి సమీపంలోని ఉన్న గుత్తి ఆర్టీసీ డిపో నుండి బస్సు సర్వీసులు పెంచాలని టీడీపీ పట్టణ అధ్యక్షుడు యంకే చౌ మార్కెట్ యార్డు చైర్మన్ సూర్యప్రతాప్ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చికెన్ శీనా ఆర్టీసి యండీ ద్వారకాతిరుమల రావు వినతిపత్రం అందజేశారు. గురువారం ఆర్టీసి యండీ ద్వారకాతిరుమల రిలయన్స్ వు గుత్తి ఆర్టీసీ డిపో తనిఖీ కి విచ్చేశారు. ఈ సందర్భంగా 44, 63 జాతీయ రహదారులు ఉండటంతో వివిధ నగరాలకు ఏంతో ప్రయాణికులు ప్రయాణం చేస్తుంటరాని వివరించారు. బేంగుళూరు, హైదరాబాద్, బొంబాయి, అంకోలా, అమరావతికి గుత్తి నుండి బస్సు సర్వీసులు పెంచాలని కోరారు. నాలుగు దశాబ్దాలుగా ఉన్న గుత్తి బస్టాండ్ శిథిలావ్యవస్థకు చేరుకుందని పెచ్చులు ఊడి ప్రయాణికులపై పడి గాయాలైన సంఘటన జరిగాయన్నారు. బస్టాండ్



ను పునఃనిర్మాణం చేపట్టడం పునరుద్దించడం పై చర్యలు తీసుకోవాలన్నారు. అంతేకాకుండా డిపో మేనేజర్ ను ఏర్పాటు చేయాలన్నారు. అంతేకాకుండా ఆర్టీసి బస్టాండ్ లో నెలకొన్న సమస్యలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లింగమయ్య, ఆర్టీసీ ఆధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజాసంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి... సిపిఎం



**కదిరి, మేజర్ న్యూస్:** కదిరి రూరల్ పరిధిలోని కుమ్మర వాండ్లపల్లి పంచాయతీలో గత నాలుగు నెలల నుంచి ఇళ్ల స్థలాల కోసం గుడిసెలు వేసుకున్న పేదలకు సిపిఎం పార్టీ జిల్లా కమిటీ తరపున గురువారం మద్దతు ప్రకటించారు. జిల్లా కార్యదర్శి సి. రామకృష్ణ, హాజరైన జిల్లా కమిటీ సభ్యులు జి.ఎల్. నరసిం హులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ గ్రామాల్లో మూడు సెంట్లు ఇళ్ల కట్టుకోవడానికి ఇస్తామన్న హామీని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు అవుతున్నా కూడా ఇంతవ రకు ఇళ్ల స్థలాల గురించి మాట్లాడకపోవడం శోచనీయమన్నారు. పేదలు కుమ్మరివాళ్ళ పల్లెలో ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 720 లో గత నాలుగు నుంచి గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్నారు/ ఇప్పటికైనా రెవిన్యూ అధికారుల స్పందించి అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమం లో ప్రాంతీయ కార్యదర్శి జగన్మోహన్, సాంబశివ, రామ్మోహన్, బాబ్జాన్ , సుధాకర్ రెడ్డి, పేదలు తదితరులు పాల్గొన్నారు.

## శింగనమలలో సంబరాలు చేసుకున్న ఆలూరు అభిమానులు



**శింగనమల,మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్ సీపీ స్టేట్ అడ్మిన్ హెడ్ గా ఆలూరు సాంబశివారెడ్డి కి పదవి రావడంతో శింగనమలలో ఆయన అభిమానులు సంబరాలు చేసుకున్నారు. వైఎస్ఆర్ సీపీ స్టేట్ అడ్మిన్ హెడ్ గా ఆలూరు సాంబశివారెడ్డిని పార్టీ అధినేత వైఎస్ జగన్ నియమించారు.ఈ సందర్భంగా సాంబశివారెడ్డి అభిమానులు వైయస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి బాణా సంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో పుట్టి ఉన్నత శిఖరాలకు అధిరోహిస్తున్న ఆలూరు సాంబశివారెడ్డి మరెన్నో పదవులు అధిరోహించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మల్లికార్జున్ రెడ్డి, దుద్దకుంట భాస్కర్ రెడ్డి, లగిశెట్టి రాజు, సర్పంచ్ వెంకట్రాముడు, నవీన్ ,కొప్పెర్ల నాగవర్ధన్ ,జెల్లి శ్రీనివాసులు యాదవ్ , జగన్ రెడ్డి,బెస్త ప్రసాద్ ,జెల్లి చందు,శ్రీకాంత్ రెడ్డి,భాస్కర్ ,మనోజ్ ,సాయి, భాషా,రాముడు,శేఖరా తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక వైద్య శిబిరాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

### లత్తవరంలో స్వస్థనారి స్వశక్తి పరివార్ వైద్య శిబిరం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మహిళల సంపూర్ణ ఆరోగ్యం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఆయుష్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహిస్తోందని, మహిళలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీ చందన, తెదేపా నాయకులు, లత్తవరం మాజీ సర్పంచ్ బోధపాటి గోవిందప్ప తెలిపారు. మండలంలోని లత్తవరం గ్రామంలో గురువారం స్వస్థనారి సశక్తి పరివార్ అభియాన్ కింద ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాల మేరకు గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు బోధపాటి గోవిందప్ప తెలిపారు. పెద్ద కౌకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీ చందన మాట్లాడుతూ మహిళలకు, గుండె జబ్బులు, నోరు, రొమ్ము, గర్భాశయం క్యాన్సర్లకు పరీక్షలు, కిషోర బాలికలు, గర్భిణీలు, పిల్లలకు వివిధ పరీక్షలు చేయడంతో పాటు అవసరమైన చికిత్సలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ యు. వెంకటరమణ, సిహెచ్ఓ అరుణ కుమారి, హెల్త్ అసిస్టెంట్లు ప్రసాదరావు, చంద్రకళ, ఎం ఎల్ హెచ్ పి పవన్ కుమార్, జ్యోతి, ప్రియాంక, ఆశా వర్కర్లు, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## ఆర్డిటి ఎఫ్ సి ఆర్ఏ రెన్యువల్ పై ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు,ఎంపీలు ఒత్తిడి తీసుకురావాలి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి ఆర్డిటీకీ ఎఫ్ సి ఆర్ఏ రెన్యువల్ చేసేందుకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎమ్మెల్యేలు, ఎంపీలు చొరవ చూపాలని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బీసీ ఆర్ దాస్ దాస్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్ర అసెంబ్లీలో గురువారం పుట్టపర్తి శాసనసభ్యులు పల్లె సింధూర రెడ్డి ఆర్డిటికి ఎఫ్ సి ఆర్ ఏ రెన్యూవల్ అంశంపై లేవనెత్తి సభాపతి దృష్టికి తీసుకు రావడం అభినందనీయమని తెలిపారు. ఆర్డిటి ఉమ్మడి అనంతపురం జిల్లాలో పేదల సంక్షేమానికి, విద్య, వైద్య, గృహ, రంగాలలో అందించిన సేవలను ఎమ్మెల్యే వివరించారన్నారు. ఎఫ్ సి ఆర్ ఏ రెన్యూవల్ విషయంలో ఆలస్యం చేస్తే ... బడుగు బలహీన వర్గాల ప్రజలు తీవ్రంగా నష్టపోతారని, ఏ.పీ ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే చొరవ తీసుకోవాలని దాస్ కోరారు.

## ఎస్సీ ,ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

### నూతన కలెక్టర్ ను కోరిన ఎస్సీ ,ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం నాయకులు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా నూతన కలెక్టర్ ఓ ఆనంద్ ను గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం నాయకులు పుష్పగుచ్చాలు అందజేసి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి వి ఎం రవిశంకర్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ, సబ్ ప్లాన్ చట్టం 2013 లక్ష్యాల మేరకు జిల్లాలోని ఎస్సి, ఎస్టీలకు మాత్రమే సబ్ ప్లాన్ నిధులు ఖర్చు చేయాలని కోరారు. జనరల్ స్కీమ్స్ లో కలపరాదని, తాజా జనాభా లెక్కల మేరకు సంపూర్ణంగా నిధుల కేటాయింపులు చేసి ఖర్చు చేయాలని కోరారు. ఖర్చు కాని మిగులు నిధులను వచ్చే ఆర్థిక సంవత్సరానికి క్యారీ ఓవర్ చేసి ఎస్సీ, ఎస్టీల సంపూర్ణ సంక్షేమానికి జిల్లా యంత్రాంగం తగు చర్యలు చేపట్టాలని నూతన కలెక్టర్ ను కోరారు. నూతన కలెక్టర్ స్పందిస్తూ లక్ష్యాలను సాధించడం కోసం సబ్ ప్లాన్ చట్టం నిబంధనల మేరకు ప్రతి రెండు నెలలకు ఒకసారి సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి తమ వంతు కృషి చేపడుతామని సానుకూలంగా హామీ ఇచ్చారని తెలిపారు.కలెక్టర్ ను కలిసిన వారిలో కేంద్ర కమిటీ కోశాధికారి జి. సోమశేఖర్, కార్యవర్గ సభ్యులు సోమశేఖర్, సలహాదారులు సుబ్బన్న సభ్యులు సురేష్ డిఈఈ , సభ్యులు శ్యాం బాబు, జేఎన్టీయు ఇంజనీర్ పాల్గొన్నారు.

## మాజీ సీఎం వైయస్ జగన్ కలిసిన ఏపీ ఏంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జెన్నె చిరంజీవి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** రాష్ట్ర మాజీ సీఎం, వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డిని బుధవారం తాడేపల్లిలోని ఆయన క్యాంపు కార్యాల యంలో ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దాసరి సువర్ణ రాజు సమక్షంలో ఏపీ ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జెన్నే చిరంజీవి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జెన్నే చిరంజీవి రాష్ట్రంలో దళితులకు ప్రైవేట్, కార్పొరేట్ రంగాలలో రిజర్వేషన్లు కల్పించాలని, అంబేద్కర్ గురుకుల పాఠశాలలో డిగ్రీ, ఇంజనీరింగ్, మెడికల్ కళాశాలు ఏర్పాటు చేయాలని, అదనంగా గురుకుల పాఠశాలలు ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల అధ్యక్షులు ,రాష్ట్ర నాయకులు,అన్ని జిల్లాల అధ్యక్షులు పాల్గొన్నారు.



## వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలి.. సిపిఐ

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** క్షేత్రస్థాయిలో ప్రజలకు, అన్ని ప్రభుత్వ శాఖలకు సంధాన కర్తలుగా విధులు నిర్వహిస్తున్న వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరిం చాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. వీఆర్ఏల సమస్యల పరిష్కారం కోసం ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ధర్నా కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం మొదట మండల వీఆర్ఏలు ఆందోళన నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి సిపిఐ, సిపిఎం, సిఐటియు నాయకులు సంఘీ భావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి శ్రీనివాసులు మాట్లా డుతూ అరకొర వేత నాలు, పనిభారంతో దుర్భర జీవనం సాగిస్తున్న వీఆర్ఏల డిమాండ్ల సాధన కోసం గతంలో ఆందోళనలు చేపట్టిన ప్రభుత్వాలు స్పందించక పోవడం దారుణం అన్నారు. గత ఎన్ని కల సమయంలో వీఆర్ఏల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చిన కూటమి పక్షాలు అధికారం పొందాక నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి, జీతాల పెంపు, ఉద్యోగ భద్రత, అర్హత గల వారికి ప్రమోషన్లు, కారుణ్య నియామకాలు వంటి డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఆయన కోరారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర సంఘ పిలుపు మేరకు తమ డిమాండ్ల సాధన కోసం చలో విజయవాడ కార్యక్రమంలో పాల్గొన్న సుమారు 63 మంది వీఆర్ఏల పై పెట్టిన కేసులను తక్షణమే తొలగించాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నాయుడు, మధు, ఆది నారాయణ, సిపిఎం నాయకులు వెంకటేష్, మండల వీఆర్ఏలు పాల్గొన్నారు.

## ఎర్రదొడ్డి లో స్వస్థనారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం



**కదిరి రూరల్, మేజర్ న్యూస్ :** కదిరి రూరల్ మండలం ఎర్రదొడ్డి గ్రామ పంచాయతీ నందు గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పట్నం వైద్యాధికారి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో స్వస్థనారి సశక్త పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహి ళలకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, చికిత్స అందించడం జరిగింది. ఈ శిబిరంలో రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్ స్క్రీనింగ్, కిషోర్ బాలికలు, గర్భవతులు , బాలింతలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.కార్యక్రమంలో సిహెచ్ఓ లక్ష్మీదేవమ్మ, సూపర్వైజర్లు విజయ శేఖర్ రావు, పద్మజ, అంగన్వాడి సూప ర్వైజర్ నిహారిక,హెల్త్ అసిస్టెంట్లు సురేంద్ర నాయక్, ప్రభాకర్ రెడ్డి, మున్నా, ఎమ్మెల్ హెచ్ లు నిరోష, పావని, ఏఎన్ఎంలు నిరీష లీలావతి, రాజేశ్వరి సరస్వతి, అంగన్వాడీ సిబ్బంది, ఆశాలు పాల్గొనడం జరిగింది.

## మాజీ మంత్రి పల్లెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెదేపా నాయకులు

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి జన్మదిన వేడుకలలో పాల్గొనేందుకు మండల టిడిపి నాయకులు పుట్టపర్తికి తరలి వెళ్లారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డికి పూలమాలలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినట్లు పులగం పల్లి సర్పంచ్ కొండే ప్రభాకర్ రెడ్డి, మైనార్టీ మండల నాయకులు అశ్వక్ ఖాన్ లు తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండి పుట్టపర్తి నియోజ కవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేయాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.



## పెండింగులో ఉన్న దరఖాస్తులను పరిష్కరించండి
### భవన నిర్మాణ కార్మిక సంఘం డిమాండ్

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** గత వైకాపా ప్రభుత్వం నుండి రాష్ట్ర భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులో పెండింగులో ఉన్న 50 వేల దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు తమ వినతిని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసుల దృష్టికి తీసుకెళ్లాలని, ఎమ్మెల్యే తనయుడు కాలవ భరత్ కు గురువారం వినతి పత్రం అందజేశారు. అలాగే కొత్త సభ్యుల నమోదు సరళతరం చేసి, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పాత కార్డులున్న వారికి రెన్యువల్ చేయాలని కోరారు. అలాగే గత వైకాపా ప్రభుత్వం బోర్డు నుండి మళ్లించిన నిధులను తిరిగి బోర్డుకు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని, వెల్ఫేర్ బోర్డు పాలక మండలిలో కార్మిక ప్రతినిధుల కోటాలో ఏఐటీయూసీ కి స్థానం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి దుర్గప్ప, శశికుమార్, తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

### రైతుల పొలం రస్తా విషయంలో
# రాజకీయం తగదు
### మీడియా సమావేశంలో మురడి రైతులు

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** వందమంది రైతుల సమస్య అయిన పొలం రస్తా విషయంలో రాజకీయం చేయడం తగదని మురడి గ్రామానికి చెందిన రైతులు అనంతశయన, శివారెడ్డి, ఎంపీటీసీ గంగాధర, సర్పంచ్ గంగప్ప అన్నారు. రస్తా తగాదా విషయమై వారు స్థానిక ఆర్ అండ్ బీ అతిథి గృహంలో గురువారం మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. గత వందేళ్లుగా ఉన్న రస్తాను గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో అధికార యంత్రాన్ని ఉపయోగించి బంద్ చేయించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ రస్తా సమస్యను పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయగా . తహసీల్దార్ శ్రీనివాసులు, ఎస్సీ గురుప్రసాద్ రెడ్డి బుధవారం క్షేత్రస్థాయికి వచ్చి, పూర్వపు రస్తా ఎలా ఉందో అదే మార్గం చూపారని తెలిపారు. అయితే మాజీ ఎమ్మెల్యే మెట్టు గోవిందరెడ్డి రస్తా బంద్ చేసిన వారికే వత్తాసు పలుకుతూ వందమందికి అన్యాయం చేయడానికి పూనుకున్నారని ఆరోపించారు. కావాలంటే ఆయన మా గ్రామానికి వచ్చి వాస్తవాలు తెలుసుకుని, రైతులకు న్యాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మురడి రైతులు పాల్గొన్నారు.



## పుట్టపర్తిలో ఘనంగా పల్లె జన్మదినం

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** పుట్టపర్తి మండల పరిధిలోని పలు గ్రామాల్లో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి జన్మదినాన్ని గురువారం తెలుగుదేశం నాయకులు ,అభిమానులు, కార్యకర్తల మధ్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. కొత్తపల్లి జయప్రకాష్ ఆధ్వర్యంలో పుట్టపర్తి గోపురం రోడ్ లో కేకును కోసి పంచిపెట్టారు.ఈ సందర్భంగా జయప్రకాష్ మాట్లాడుతూ అనునిత్యం ప్రజల కోసం పరితపించే పల్లె ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరారు. పుట్టపర్తి ప్రశాంతి గ్రామం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వద్ద రావుల సుబ్రహ్మణ్యం, అంబులెన్స్ రమేష్ ఆధ్వర్యంలో పల్లె రఘునాథరెడ్డి జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రశాంతి గ్రామం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పెన్నులు, పలకలు, నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం మామిళ్ళకుంట క్రాస్ నందు కూడలిలో యువ నాయకుడు బద్రీనాథ్ చౌదరి, విశ్వనాథ్ ఆధ్వర్యంలో పల్లె జన్మదిన సందర్భంగా శ్రీసాయి బాలాజీ కళాశాల విద్యార్థులకు ఆయన చేతుల మీదుగా నోటు పుస్తకాలు పెన్నులు పంపిణీ చేశారు. పూలమాలలు గజమాలలు బొకేలు, శాలవలతో ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పల్లెతో సెల్ఫీలు, ఫోటోలు దిగడానికి, విద్యార్థులు కార్యకర్తలు నాయకులు ఎగబడ్డారు. ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు, సోమ కోటి ఆదినారాయణ, శ్రీరామిరెడ్డి, పుల్లప్ప, వనం కృష్ణారెడ్డి, కంసల నారాయణస్వామి, కప్పల బండ కాంట్రాక్టర్ చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్, లెక్కల గోపాల్, మాజీ ఎంపిటిసి వెంకట రాముడు, వెంకట గారి పల్లి ఓబులేసు, వైకుంఠ, కొట్లపల్లి రామయ్య, నాగిరెడ్డి. పుట్టపర్తి 5వార్డ్ ఇంచార్జ్ కొత్తపల్లి నారాయణస్వామి కోనంకి నాయుడు ర సుభాష్ సాకే సుధాకర్ శ్రీనివాసులు నారాయణస్వామి సాయికుమార్ పాల్గొన్నారు.





### జిల్లా కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన
## ఎన్నార్ై విద్యాసంస్థల ఛైర్మన్

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లాకు నూతనంగా కలెక్టర్ గా నియమితులైన ఓ.ఆనంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి ఎన్నార్ై విద్యాసంస్థల ఛైర్మన్ వెన్నపూస విశ్వనాథ్ రెడ్డి, వైస్- ఛైర్మన్ దివ్యారెడ్డి, ఎం.డి వెన్నపూస చంటిరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ ని వారి కార్యాలయం లో కలిసి మీ లాంటి యువ ఐఏఎస్ జిల్లాకు రావడం సంతోషంగా ఉందని, గర్వకారణమని, మీ లాంటి అధికారులను చూసాక విద్యార్థులు మరెంతో స్ఫూర్తి చెంది, తమ యొక్క జీవితాలలో అత్యున్నతమైన స్థాయిలో కొలువు దీరుతారని ఛైర్మన్ విశ్వనాథ్ రెడ్డి తెలిపారు. అదే కాకుండా కళాశాలలో త్వరలో జరుగబోయే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని విజ్ఞప్తి చేయగా, తప్పకుండా వస్తానని తెలియజేస్తూ.. విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలియజేశారు. కార్యక్రమంలో డైరెక్టర్ అనూష రెడ్డి, అకడమిక్, అడ్మిన్ ప్రిన్సిపాళ్లు వెంకటేశ్, అంబికా, హర్షవర్ధిని, విద్యారెడ్డి, అపర్ణ రెడ్డి,ప్రశాంత్ నాయక్, తలారి కవిత, వెంకటేష్,రంజిత్,ముఖేష్, రామంజినా రెడ్డి, శ్రీహరి, మల్లికార్జున విద్యార్థులు పాల్గొన్నారు.

### బేషరతు క్షమాపణలు చెప్పకపోతే
## రాష్ట్ర వ్యాప్త నిరసనలు చేపడతాం
### - ఏపీ పంచాయతీ కార్యదర్శుల సమాఖ్య

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ప్రకాశం జిల్లాలో పంచాయతీ కార్యదర్శులను, సచివాలయ ఉద్యోగులను చులకనగా, పంచాయతీరాజ్ శాఖ ను అవమానించేలా వ్యాఖ్యలు చేసిన ఆ జిల్లా జెసి రోనంకి గోపాలకృష్ణ బేషరతుగా క్షమాపణలు చెప్పాలని ఆంధ్రప్రదేశ్ పంచాయతీ కార్యదర్శుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు వర్ల శంకర్, ప్రధాన కార్యదర్శి రమేష్, కోశాధికారి ముదినేని కొండలు, ఆ కమిటీ సభ్యులు గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పంచాయతీ కార్యదర్శులపై పని భారం తీవ్రంగా ఉందని...కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాల అమలు పరవేక్షణ, సచివాలయ సిబ్బంది మానిటరింగ్, ఉదయం 6 గంటలకే పంచాయతీల్లో పరిశుద్ధ పనుల పర్యవేక్షణ, ఐ విఆర్ఎస్ కాల్స్, సర్వేలు, స్వామిత్ర, తల్లికి వందనం, వాహన మిత్ర, పెన్షన్ల పంపిణీ, రైస్ కార్డులు, మనమిత్ర, రైస్ కార్డుల పంపిణీ, తాగునీరు, వీధి దీపాల ఏర్పాటు పనులను, గ్రామ, సచివాలయ పరిధిలో జరిగే సమావేశాలు నిర్వహిస్తూ.. పంచాయతీల అభివృద్ధికి శ్రమిస్తున్న పంచాయతీ కార్యదర్శుల మనోభావాలు దెబ్బతినేలా దురుసుగా మాట్లాడడం బాధాకరం అన్నారు. ఇటీవల జరిగిన కలెక్టర్ల సదస్సులో కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ కూడా పంచాయతీరాజ్ శాఖ బాగా పనిచేస్తున్నారని, కితాబు కూడా ఇచ్చారని.. ఇలాంటి పరిస్థితుల్లలో జేసీ దురుసు వ్యాఖ్యలు అవమానించి ఎలా ఉన్నాయని, వెంటనే క్షమాపణలు చెప్పకపోతే రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శులు ఆందోళనలు చేపడతామని తెలియజేశారు.

## తోపుదుర్తి కవితను పరామర్శించిన జక్కంపూడి రాజా



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:** వైసీపీ సీనియర్ నేత తోపుదుర్తి భాస్కర్‌రెడ్డి సతీమణి తోపుదుర్తి కవితను వైసీపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జక్కంపూడి రాజా గురువారం పరామర్శించారు. ఇటీవల తోపుదుర్తి భాస్కర్‌రెడ్డి గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలిసిందే. గురువారం రాత్రి అనంతపురం చేరుకున్న జక్కంపూడి రాజా ముందుగా వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డిని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకం గా కలిశారు. అక్కడి నుంచి అనంత వెంకటరామిరెడ్డి, రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, ఇతర నాయకులతో కలిసి తోపుదుర్తి కవిత ఇంటికి వెళ్లి ఆమెను పరామర్శించారు. తోపుదుర్తి భాస్కర్‌రెడ్డి అకాల మృతికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. భాస్కర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## బ్రహ్మసముద్రం గ్రామం పంచాయతీ నూతన కమిటీ ఎన్నిక



**బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ :** వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో కళ్యాణదుర్గం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య బ్రహ్మసముద్రం గ్రామం పంచాయతీ నూతన కమిటీలను ఎన్నుకున్నారు. బ్రహ్మసముద్రం మండలం వైయస్సార్సీపీ మండల కన్వీనర్ పాలబండ్ల చంద్రశేఖర్, ఎంపీపీ కంభం చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా పంచాయతీరాజ్ కార్యదర్శి గోపాల్ రెడ్డి, గ్రామ సర్పంచ్ మల్లికార్జున అధ్యక్షతన ఈ కమిటీ నియమించడమైనది. అధ్యక్షులుగా గొల్ల శివలింగ, మల్లికార్జున, ప్రధాన కార్యదర్శి, ప్రధాన కార్యదర్శి జేడి వీరదాస్, ప్రధాన కార్యదర్శి డి ఓబులేష్, ప్రధాన కార్యదర్శి జి నీలాంజనేయులు, ప్రధాన కార్యదర్శి యు మోహన్, ప్రధాన కార్యదర్శి జి బసవరాజ్, ప్రధాన కార్యదర్శి యు రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఎం లింగప్ప, ప్రధాన కార్యదర్శి హెచ్చి తిప్పేస్వామి, ప్రధాన కార్యదర్శి హెచ్ వన్నూరు స్వామి, ప్రధాన కార్యదర్శి డి జయన్న, కార్యదర్శులు కార్యదర్శి జి బచ్చలి ఈరన్న, కార్యదర్శి ఎం రాజేష్, కార్యదర్శి జి బసప్ప, కార్యదర్శి ఎం జి జయన్న, కార్యదర్శి జి బసవరాజ్, కార్యదర్శి యు దేవరాజ్, కార్యదర్శి ఎం వన్నూరు స్వామి, బూత్ కమిటీ అధ్యక్షులు ఏ విజయ్ కుమార్, ఎంజి ప్రశాంత్, ఎం ఆనంద్ లను ఎన్నుకోవడమైనది. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మండల యూత్ అధ్యక్షులు ఏసప్ తాలూకా అంగన్వాడీ వింగ్ సునీతమ్మ మరియు వైసిపి నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తపాలా జీవిత బీమాను సద్వినియోగం చేసుకోండి
### డోర్ టు డోర్ క్యాంపియన్‌లో పోస్టల్ ఉద్యోగులు




**కుందుర్పి, మేజర్ న్యూస్ :** తపాలా జీవిత బీమా పాలసీను సద్వినియోగం చేసుకోవాలని పోస్టల్ ఉద్యోగులు గురువారం మండల కేంద్రంలో డోర్ టు డోర్ అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కుందుర్పి పోస్టల్ అధికారి రాజేష్ ఆధ్వర్యంలో స్థానిక రామాలయం వద్ద పోస్టల్ జీవితా భీమా పాలసిలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం మండలంలోని వివిధ పోస్ట్ ఆఫీస్ లో పనిచేస్తున్న ఉద్యోగులందరూ కలిసి ర్యాలీ నిర్వహించి గడప గడప తిరుగుతూ పోస్టల్ భీమాను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు తెలియజేశారు. గతంలో కేవలం ఉద్యోగులకు మాత్రమే ఇస్తున్న పిఎల్ఐ పాలసీ ఇప్పుడు డిగ్రీ హోల్డర్లకు కూడా అందించే సౌకర్యం పోస్ట్ ఆఫీస్ లో ఉందన్నారు. పది వేల నుండి 10లక్షల రూపాయల వరకు విలువ గలిగిన జీవిత భీమా పాలసీలను ప్రజల సద్వినియోగం చేసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అందించే అన్ని భీమాలను పోస్ట్ ఆఫీస్ ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రధాన ఉద్దేశంతో పోస్ట్ ఆఫీస్ ద్వారా ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని కల్పిస్తుందన్నారు. గురువారం జరిగే వారపు సంతలో భాగంగా పోస్టల్ ఉద్యోగులు సంతలోని ప్రతి చిరువ్యాపారికి పోస్టల్ జీవిత భీమా గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పోస్టులు ఉద్యోగులు పాల్గొన్నారు.



## నీట్ పరీక్షల్లో రాణించిన వర్షిత

### సన్మానం చేసిన కురుబ సంఘం కమిటీ సభ్యులు

**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ కురుబ సంఘం అధ్యక్షుడు, టీడీపీ నాయకులు కామక్కపల్లి నాగరాజు కూతురు కె వర్షిత, నీట్ పరీక్షల్లో ఉత్తీర్ణురాలై నంద్యాల శాంతిరామ్ మెడికల్ కళాశాలలో ఉచిత సీట్ సాధించిన సందర్భంగా నియోజకవర్గ కురుబ సంఘం తరుపున సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థిని వర్షిత మాట్లాడుతూ తన తల్లితండ్రుల ఆశయాలను నెరవేర్చేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆమె తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కంబదూర్ మండల కురుబ సంఘం అధ్యక్షుడు రామకృష్ణ, వారి సతీమణి రాధ, తాలూకా ప్రధాన కార్యదర్శి కురుగౌడ్, బ్రహ్మ సముద్రం కురుబ సంఘం అధ్యక్షుడు నాగరాజు, రూరల్ కురుబ సంఘం అధ్యక్షుడు పరుశు రాం, శెట్టురు కురుబ సంఘం అధ్యక్షుడు నాగరాజు, పట్టణ కురుబ సంఘం అధ్యక్షుడు రామకృష్ణ, కొడిపల్లి శివ పాల్గొన్నారు.

## కరెంటు తీగలు వేలాడుతున్న పట్టించుకోని అధికారులు



**కంబదూరు, మేజర్ న్యూస్ :** కంబదూరు మండల కేంద్రంలోని చెరువు కింద అక్కమ్మ ఆలయ సమీపంలో మాగాణి భూములలో చేతి కందే ఎత్తులో మెయిన్ విద్యుత్ తీగలు ఉన్నాయని అక్కడి రైతులు తెలిపారు. ఈ విషయంపై పలు మార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా, ఏ మాత్రం స్పందించలేదని రైతులు అంటున్నారు. అహెూ రాత్రులు పొలం వైపు వెళ్తుంటామని, ఐతే చేతి కందే ఎత్తులో మెయిన్ లైన్ విద్యుత్ తీగలు ఉండటంతో ప్రాణాలను అరకొర చేతిలో పెట్టుకుని పొలం పనులు చేయాల్సి ఉందని అటు వైపు ఉన్న రైతులు ఆవేదన వెలిబుచ్చారు. ఈ విషయమై సంబంధిత అధికారులు స్పందించి, వేలాడుతున్న విద్యుత్ తీగలు ఎత్తులో ఉంచి ప్రాణ ముప్పు కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.






## స్వస్త్ నారి స శక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంను నిర్వహించి...

### ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించిన వైద్యురాలు ఆసియా

**కంబదూరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని జక్కిరెడ్డిపల్లి, పలు గ్రామాల లో గురువారం స్వస్తి నాని స శక్తి పరిహార అభియాన్ కార్యక్రమంను వైద్యురాలు ఆసియా ఆధ్వర్యంలో నిర్వహించారు. కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ప్రాథమిక వైద్య సిబ్బంది ఈ కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వైద్యురాలు ఆసియా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం ఆరోగ్య పట్ల అవగాహన కల్పిస్తూ, ఎన్నో లక్షలు ఖర్చుపెట్టి ప్రజల ఆరోగ్యం మెరుగుపడడం కోసం పౌష్టిక ఆహారంతో పాటు తదితర ఏర్పాట్లను ప్రజల కోసం అందజేస్తుందని డాక్టర్ ఆసియా తెలిపారు. గ్రామాలలో నివాసం ఉండే చోట ప్రజలు పరిశుభ్రతను పాటించి, పరిసరాల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల ప్రజలు రోగాల బారిన పడకుండా కాపాడవచ్చు అని వైద్యుల ఆసియా తెలిపారు. మహిళలకు, వృద్ధులు చిన్న పిల్లలకు సీజనల్ వ్యాధుల వల్ల వచ్చే జబ్బులు పైన ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ప్రజలందరూ అప్రమత్తంగా ఆరోగ్యపట్ల జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం ఈ గ్రామంలో 208మందికి వైద్యం అందించినట్లు డాక్టర్ ఆసియా తెలిపారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ కమలమ్మ, సూపర్డెంట్ లీలావతి, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, గ్రామ ప్రజలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వీఆర్ఏల ధర్నా

**కనేకల్, మేజర్ న్యూస్ :** గ్రామ వీఆర్ఏలకు కనీస వేతనం రూ.21వేలుగా నిర్ధారించాలని డిమాండ్ చేస్తూ కనేకల్ మండల తహసిల్దార్ కార్యాలయం ఎదుట గురువారం వీఆర్ఏలు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు తమ సమస్యలను అధికారులకు తెలియజేస్తూ గట్టిగా నినాదాలు చేశారు. మేము రోజూ గ్రామాల్లో కష్టపడి పని చేస్తున్నప్పటికీ మా జీతాలు చాలా తక్కువగా ఉన్నాయని. ఇలాంటి జీతాలతో జీవనం సాగించడం అసాధ్యంగా ఉందని. ప్రభుత్వం వెంటనే కనీస వేతనం రూ.21వేలుగా పెంచి, మా కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే వీఆర్ఏలుగా పనిచేస్తున్న వారిని ప్రమోషన్ ఆధారంగా వీఆర్వోలుగా నియమించాలని, గ్రామాల్లో ఖాళీగా ఉన్న నైట్ వాచ్మెన్, అటెండర్ పోస్టులను వీఆర్ఏలతోనే భర్తీ చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. సాధారణ ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో తమకు న్యాయం చేయాలని, స్పష్టమైన హామీ రాకపోతే తమ ఆందోళన కార్యక్రమాలను కొనసాగిస్తామని హెచ్చరించారు. ధర్నా ప్రాంగణంలో వీఆర్ఏలు నినాదాలు చేస్తూ తమ సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలంటూ డిమాండ్ చేశారు. స్థానిక ప్రజలు, సంఘాల ప్రతినిధులు కూడా వీఆర్ఏలకు సంఘీభావం ప్రకటించారు.

## రాణి నగర్‌లో పోషణ పక్షోత్సవం



**అనంతపురం, మేజర్ న్యూస్ :** నగరంలోని అనంతపురం అర్బన్ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఉన్న రాణి నగర్ అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్షోత్సవ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్త లక్ష్మీనరసమ్మ నేతృత్వంలో కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రధానంగా అంగన్వాడీ కేంద్రానికి వచ్చే చిన్నారులకు బాలామృతం అందించే విధానం గురించి వివరించడం జరిగింది. బాలామృతం పెట్టడం ద్వారా చిన్నారులలో ఎదుగుదల జరిగే వ్యవహారాన్ని తల్లులకు క్షుణ్ణంగా వివరించడం జరిగింది. అంగన్వాడీ కేంద్రంలో అందించే వివిధ పోషక ఆహారం గురించి వివరిస్తూ వాటిని ఏ విధంగా తీసుకోవాలి వాటి వల్ల తల్లికి చిన్నారికి కలిగే లాభాలను గురించి వివరించే విధానంతో పోషణ పక్షోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా ఏడు నెలలు దాటిన గర్భవతుల వివరాలను వారి కుటుంబ సభ్యులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## నాఫెడ్ సంస్థ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన

**యాడికి, మేజర్ న్యూస్ :** మండల పరిధి రాయలచెరువు గ్రామం నందు గురువారం యాడికి మండల రైతు ఉత్పత్తి దారుల సంస్థ ఆధ్వర్యంలో రైతులకు పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహిళ రైతులు చిన్న సన్నకారు రైతులు పాల్గొని ఉత్పత్తి దారుల నుండి పలు సమస్యలకు సమాధానాలు రాబట్టారు. కేంద్ర ప్రభుత్వం దేశం మొత్తం మీద 10వేల రైతు ఉత్పత్తి సంస్థలు నిర్వహిస్తున్నారనీ, ఇందులో యాడికి మండలం ఉండటం ఆనందదాయకమన్నారు. ఇలాంటి సంస్థలు రైతులకు పంట కొనుగోలులో ముఖ్య పాత్ర వహిస్తున్నాయనీ, ఎటువంటి దళారీ వ్యవస్థ లేకుండా, పంటను రైతులే విక్రయించే వెసలు బాటు ఉండడం విశేషమని, తూకాలలో ఎటువంటి అభ్య%శీ%తరాలు లేకుండా చూస్తారన్నారు. ఒక సారి రూ.1100లు చెల్లించి సభ్యత్వం నమోదు చేసుకుంటే, సంస్థ వారు జరిపే అమ్మకాలు టార్పాలిన్, స్ప్రేయర్స్, ఫర్టిలైజర్, పెస్టిసైడ్, సీడ్స్ ఇలాంటి రైతులకు కావాల్సిన ఇన్పుట్ మార్కెటింగ్ లో రాయితీ కల్పిస్తారని ఈ సమాచారం ప్రతి రైతు అవగాహన కల్పించుకోవాలని వారు కోరారు. రైతులు రాబోవు తరాలకు అనుగుణంగా రైతు ఉత్పత్తి దారుల సంస్థలకు ప్రోత్సాహకంగా నిలవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం చంద్ర శేఖర్ సంస్థ రీజినల్ మేనేజర్ లక్ష్మి నారాయణ మౌలాలి, సంస్థ బోర్డ్ మెంబర్స్, సీఈఓ, సుజాత రైతులు పాల్గొన్నారు.



## బుగ్గ రామలింగేశ్వర స్వామి హుండీ లెక్కింపు

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలోని పెన్నా నది ఒడ్డున వెలసిన బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శాశ్వత హుండీ లెక్కింపు కార్యక్రమం గురువారం నిర్వహించారు. హుండీ ఆదాయం మొత్తం రూ. 6,64,995 ఇచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం డివిజన్ దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఎం వన్నూరు స్వామి, ఈవో రామాంజనేయులు, ఆలయ చైర్మన్ చంద్రమోహన్ నాయుడు, కమిటీ సభ్యులు చవ్వ రంగనాథరెడ్డి, మరియు ఆలయ సిబ్బంది, సేవకులు పాల్గొన్నారు.